
వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కలెక్టర్, జెసి

కృష్ణా బోర్డు కోసం మళ్లీ ఉద్యమం

- కర్నూలులోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ - 17న ఉమ్మడి జిల్లాలో నిరసనలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కోసం మళ్లీ ఉద్యమం సాగనుంది. కర్నూలులోనే కృష్ణా బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో ఆందోళనలు నిర్వహించారు. మళ్లీ ఆందోళనలను తిరిగి ప్రారంభించనున్నారు. 17న ఉమ్మడి జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు...

ఒకప్పటి రాజధాని అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో గుంద్రేవులతో పాటు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం కర్నూలులోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. బోర్డు సాధన కోసం తీవ్ర ఉద్యమం చేసేందుకు ఉద్యమకారులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా జలాల నుంచి హంద్రీనీవా పథకం ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుంది. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సైతం నీటిని పంపుతున్నారు. రాయలసీమకు నీటి పంపిణీలో సమన్యాయం జరగాలన్నా, స్థానిక నీటి అవసరాలు గుర్తించాలన్నా బోర్డు కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయాలని సీమ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కృష్ణా బోర్డు విశాఖకు తరలించాలని కేంద్రంకు లేఖ రాయగా, అంతక ముందు టిడిపి ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేయాలని కేంద్రంకు లేఖ రాసిన సంగతి విధితమే. రాష్ట్ర విభజన సమయంలో కృష్ణా బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణ కమిటీ కూడా సూచించింది. అందుకు అనుగుణంగా గత ప్రభుత్వంలో బోర్డు ఏర్పాటు కోసం కర్నూలులో స్థలాన్ని కూడా ఎంపిక చేశారు. బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మూడేళ్లుగా డిమాండ్ కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలో మరోసారి ఆ డిమాండ్‌తో భారీ సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలతో సోమవారం నంద్యాలలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ



సమావేశంలో పలు రాజకీయ పార్టీ నేతలతో పాటు, వామపక్షాలు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. వీరందరి నేతృత్వంలో నిర్వహించిన సమీక్ష మేరకు కృష్ణా బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలన్నది ప్రధాన డిమాండ్. ఈ క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా నదికి ఏ మాత్రం సంబంధం లేని విశాఖపట్నంలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పున:సమీక్షించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం సూచించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఏర్పాటుకు అత్యంత ఆవశ్యకత, అనుకూలమైన అంశాల గురించి సమగ్రంగా వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నీటి వినియోగానికి, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైనది శ్రీశైలం రిజర్వాయర్ కావడంతో కృష్ణా జలాల నిర్వహణ, వినియోగంపై పర్యవేక్షణకు శ్రీశైలం రిజర్వాయర్ ఉన్న కర్నూలులో బోర్డు ఏర్పాటు చేయాలని రైతు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలనా వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ రాయలసీమలో న్యాయ రాజధాని ఏర్పాటును ప్రకటించిన ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్రాలు కృష్ణా జలాల వినియోగంలో రోజువారి వివాదాల పరిష్కారానికి కీలకమైన న్యాయవ్యవస్థలో భాగమైన కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటును కర్నూలులో ఏర్పాటు చేయడంతో తొలి అడుగు వేయాలని ప్రభుత్వానికి రైతు, ప్రజా సంఘాల నేతలు సూచిస్తున్నారు.

వివేకానందుని జీవితం ఆదర్శం

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కలెక్టర్ పి.కోటేశ్వర రావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని జరుపుకుంటామని, అందులో భాగంగానే ఈరోజు కూడా జరుపుకుంటున్నామని, ఇదే రోజున వివేకానందునికి యువతతో లోతైన అనుబంధం ఉన్నందున కేంద్ర ప్రభుత్వం 'జాతీయ యువజన దినోత్సవం'గా ప్రకటించారని జిల్లా కలెక్టర్ తెలిపారు. యువతను సరైన మార్గంలో నడిపించేందుకు వివేకానంద ఎన్నో విజయ రహస్యాలను అందరితోనూ పంచుకున్నారని అన్నారు. స్వామి ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధికంగా యువత ఉన్న దేశం మనదేనని, దేశాభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమని, వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి యువత పాటుపడాలన్నారు. యువత అందరూ స్వామి వివేకానందుని మార్గంలో పయనించి ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలన్నారు. ఆయన ఆలోచనలు, ఆశయాలను అనుసరించిన వారి యొక్క వ్యక్తిత్వం ఖచ్చితంగా మారుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వివేకానందుడు యువతకు ప్రేరణనిచ్చే సూక్తులు, స్ఫూర్తివంతమైన సందేశాలను జిల్లా కలెక్టర్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సిఇఒ పివి.రమణ, సిపిఒ అప్పలకొండ, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, డిఆర్‌డిఎ పిడి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ.26 వేల వేతనమివ్వాలి

- తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా



ధర్నా నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి- గూడూరు

అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని గురువారం గూడూరు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. సిఐటియు డివిజన్ కార్యదర్శి జె. మోహన్, మండల అధ్యక్షుడు సుహాసిని, మంజుల మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడీల సెంటర్ పరిధిలోని పేద గర్భిణీలు బాలింతలు చిన్న పిల్లలకు అనేక సేవలు అందిస్తున్నారని తెలిపారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకాన్ని అమలు చేసిన మెనూకు తగిన విధంగా మెనూ ఛార్జీలు సరుకులు పెంచలేదన్నారు. అంగన్‌వాడి సెంటర్లకు కొత్తగా సచివాలయాలు పర్యవేక్షణ చేయాలని నిర్ణయించారని, సెంటర్లకు నిధులు పెంచి అంగన్వాడీలకు ఉద్యోగత భద్రత కల్పించాలన్నారు. కనీసం వేతనం రూ.26 వేల ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, ఎగ్జామ్‌కు సంబంధం లేకుండా సీనియార్టీ ప్రకారం అంగన్వాడి వర్కర్లను సూపర్వైజర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, ప్రతి అంగన్వాడి సెంటర్‌కు గ్యాస్‌కు ప్రభుత్వమే సరఫరా చేయాలని, అదేవిధంగా ర్యాలీలను సభలను నిర్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నెంబర్ ఒకటిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రామాంజనమ్మ, రామమ్మ, రత్నమ్మ, కళావతి, సుజాత, వరలక్ష్మి, సునంద, రామేశ్వరీ, మునెమ్మలతో పాటు మండలంలోని ఆయా అంగన్వాడి సెంటర్ల కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీసు కానిస్టేబుల్ నమూనా పరీక్ష పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జనవరి 18న నిర్వహించే పోలీస్ కానిస్టేబుల్ రాష్ట్రస్థాయి పరీక్ష మోడల్ ఎగ్జామ్ పోస్టర్ నిరుద్యోగులతో కలిపి కర్నూలు జిల్లా గ్రంథాలయంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్, జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్, నగర ఉపాధ్యక్షులు సూర్య, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్ష కార్యదర్శులు అమర్ సాయి, ఉదయ్, నాయకులు అబూబాకర్ కలిసి విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పోటీ పరీక్షల నిపుణులు ప్రముఖ విద్యావేత్త కె ఎస్.లక్ష్మణరావు పట్టభద్రుల ఎమ్మెల్సీ పర్యవేక్షణలో మోడల్ ఎగ్జామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఈ నమూనా పరీక్షలో పాల్గొనడం ద్వారా రాష్ట్రస్థాయిలో వారి ప్రతిభను పరీక్షించుకోవడానికి, ప్రముఖుల చేత తయారవుతున్న మోడల్ ఎగ్జామ్ రాయడం ద్వారా మరొకసారి వారి నైపుణ్యాన్ని పరీక్షించుకోవడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ మోడల్ ఎగ్జామ్‌ను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని, ఆలూరు కేంద్రాలలో జనవరి 18న సాయంత్రం రెండు గంటల నుండి 5 గంటల వరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. మోడల్ పరీక్ష రాయాలనుకున్న అభ్యర్థులు రూ.100 ఫీజు చెల్లించి 16లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి రెండవ మూడవ ర్యాంకు సాధించిన అభ్యర్థులకు ప్రముఖుల చేత ఘనంగా సన్మానం ఉంటుందని తెలిపారు. నగేష్ 9703923473, రాఘవేంద్ర 9676769878, హుస్సేన్‌బాష 9966071040, ఎమ్మిగనూరు సురేష్ 955048727, ఆదోని వీరేష్ 9703525782, ఉచ్చిరప్ప 7989913281, ఆలూరు మైన 7731049824 నంబర్లకు సంప్రదించాలని కోరారు. పరీక్షా కేంద్రాలు కర్నూలు జిల్లా గ్రంథాలయం, ఎస్‌విఆర్ విజేత స్టడీ సర్కిల్, ప్రదీప్ అకాడమీ, ఆర్ఎస్ అకాడమీ కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, ఆలూరులలో ఉంటాయని తెలిపారు.


గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు


డిఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను
వాయిదా వేయాలి

- డిఇఒకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

బదిలీలు ప్రమోషన్స్ కోర్టు పరిధిలో ఉన్నందున విద్యాశాఖ చేపడుతున్న వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను వాయిదా వేయాలని యుటిఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డిని యుటిఎఫ్ ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రం అందజేసింది. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప,జయరాజు జిల్లా సహాధ్యక్షుడు రవికుమార్, ఆర్థిక కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కార్యదర్శి నవీన్ పాటి, నాయకులు వెంకటేశ్వరరెడ్డి, యు.రాజు, కేశవులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాత్కాలిక ప్రాతిపాదికన నియమాకం చేయడానికి అనుసరించే ప్రక్రియలో పాఠశాల విద్యా కమిషనర్ పాఠశాల విద్యా ప్రిన్సిపల్ కార్యదర్శి ఇచ్చిన ఉత్తర్వులు భిన్నంగా ఉన్నాయన్నారు. డిఇఒ జిల్లా స్థాయిలో కౌన్సిలింగ్ నిర్వహించకుండా మండల స్థాయిలో ఎంఇఒలకు అప్పగించడం వల్ల గందరగోళం ఏర్పడుతుందన్నారు. వర్క్ అడ్జస్ట్‌మెంట్ ప్రక్రియను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అక్టోబర్ 2022లో ప్రమోషన్స్ విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ నిర్వహించి తాత్కాలిక ప్రాతిపదికన స్థానాలు కేటాయించకుండా మండలంలో సబ్జెక్టు టీచర్ల కొరత ఎంత వుంది అర్హత గల ఎస్‌జిటిలు ఎంతమంది వున్నారో లెక్కతీసి అవసరమైన వారికంటే ఎక్కువగా వుంటే పక్క మండలాలకు కేటాయించడం వంటి అసంబద్ధమైన విధానాలను కొనసాగిస్తున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దుచేసి ప్రమోషన్స్‌కు విల్లింగ్ ఇచ్చిన సబ్జెక్టు టీచర్లుకు జిల్లా స్థాయిలో కౌన్సెలింగ్ నిర్వహించాలని వారి డిమాండ్ చేశారు. లేకపోతే కౌన్సిలింగ్ ప్రక్రియను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.


ఫుట్ పాత్‌లను పరిశీలిస్తున్న పట్టణ పౌరసంక్షేమ సంఘం నాయకులు

బాగున్న ఫుట్‌ఫాతులను కూలగొడుతున్నారు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కాలువల్లో మురుగు తొలగింపు పేరుతో రూ.లక్షలతో నిర్మించిన ఫుట్పాతులను కూలగొడుతున్నారు. గత రెండు రోజులుగా ఎస్‌టిబిసి కాలేజీ ఎదుట మురుగు కాలువల్లో పురుగును తీసి ఫుట్పాతులపై వేస్తున్నారు. 2,3 రోజులు తర్వాత జెసిబితో తొలగిస్తున్నందువల్ల ఫుట్పాతులన్నీ కూలిపోతున్నాయి. గురువారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఇరిగినేని పుల్లారెడ్డి, నగర నాయకులు పి.ఇక్బాల్, ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంతవరకు బాగున్న మురుగు కాలువలను కూలగొట్టారని, అవసరం లేకపోయినా డివైడర్లకు సిమెంటు పూతను పూసి బిల్లులు తీసుకోవడం చూశామన్నారు. ఇప్పుడు మరిన్ని కమీషన్ల కోసం ఉన్న ఫుట్పాత్లను కూల కొడుతున్నారా?అని ప్రశ్నించారు. మురుగుకాలువలను శుభ్రం చేసే సందర్భంలో ఫుట్పాతులను కూలగొట్టడం చరిత్రలో ఎప్పుడు చూడలేదన్నారు. కమిషనర్ జోక్యం చేసుకొని ఫుట్పాతులు కూలగొట్టడానికి కారణమైన అధికారులు లేదా కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని మొత్తం నష్ట పరిహారాన్ని రికవరీ చేయాలని కోరారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే చట్ట ప్రకారం తామే చర్యలకు పూనుకుంటామని హెచ్చరించారు. నగర నాయకులు ఎం.యాకోబు, ఎన్. మదిలేటి, కె.శ్రీనివాసులు, మధుసూదన్ పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై విజిలెన్స్ వరుస దాడులు

12 మంది స్టాంప్ వెండర్ల సస్పెన్షన్


తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి-కర్నూలుక్రైమ్: సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్టాంప్ వెండర్లు చేస్తున్న అవినీతిపై విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు వరుసగా దాగుడులకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 5న కర్నూల్ నగరంలోని ఎపిహెచ్‌బి కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఉన్న కర్నూలు రిజిస్టార్ కార్యాలయం కల్లూరు సబ్ రిజిస్టార్ కార్యాలయం వద్ద దాడులు నిర్వహించారు. తాజాగా గురువారం నంద్యాల జిల్లాలోని సబ్‌రిజిస్టార్ కార్యాలయ పరిధిలో ఈ దాడులను కొన సాగించారని కర్నూలు నంద్యాల జిల్లాల విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ఎస్‌పి కె. తిరుమలేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సబ్ రిజిస్టార్ కార్యాలయ పరిధిలో స్టాంప్ సెంటర్లుగా లైసెన్లు పొందిన కొంతమంది స్టాంపుల పై ఉన్న అసలు విలువ కంటే మూడు రెట్లు అధికంగా స్టాంపు పేపర్లను అమ్మి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నా రన్నారు. ఈ దాడుల్లో గుర్తించామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో పట్టుబడిన వారిలో కర్నూలు జిల్లాకు వివిధ సబ్ రిజిస్టార్ ర్ కార్యాల యాలకు సంబంధించిన స్టాంప్ వెండర్లు బోయ రవి, యు వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, కె.అబ్దుల్లా, పి.వెంకటరెడ్డి, ఇ. ప్రభాకర్, సి.అనిల్ కుమార్, ఎస్.మహమ్మద్ హుస్సేన్ ఉన్నారు. నంద్యాల జిల్లాకు సంబంధించి పట్టుబడిన స్టాంపు వెండర్లలో బి.శ్రీనివాసులు, వైవి.కృష్ణయ్య, పి.వెంకటయ్య ముగ్గురు ఇ.సుంకన్న కూడా ఉన్నారని తెలిపారు. వారి వద్ద నుండి స్టాంపు పేపర్ల స్టాకును స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిపై నమోదయిన కేసు దర్యాప్తు పూర్తయ్యే వరకు వారిని సస్పెండ్ చేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు ఉత్తర్వులు వెలువరించారని స్పష్టం చేశారు.

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగాన్ని సవాల్ చేసేలా మాట్లాడిన ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి అవాజ్‌కమిటీ రాష్ట్రఅధ్యక్షుడు ఎస్ఎ.సుభాన్, రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ షరీఫ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోహన్ భగవత్,ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, భారత రాజ్యాంగాన్ని, పౌరుల సమానహక్కులను, చట్టబద్ధ పాలనను, లౌకిక ప్రజాస్వామ్యాన్ని అవమానించే పద్ధతిలో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు పేర్కొన్నారు. సురక్షితంగా ఉండాలంటే ముస్లింలు ఆధిపత్యపు ఆలోచనలను విడనాడాలని, ముస్లిం మైనార్టీలను ఆయన హెచ్చరించాడని వారు తప్పుపట్టారు. మతం ప్రాతిపాదికన, భారత పౌరుల్లో ఒక వర్గానికి వ్యతిరేకంగా, హింసకు పాల్పడాలంటూ పిలుపునివ్వడాన్ని అవాజ్ కమిటీగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. వాస్తవానికి హింసకు పాల్పడేది హిందూ సమాజం కాదని, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలతో మత ఉన్మాదం తలకెత్తుకున్న మూకలు తప్పమరొకరు కాదన్నారు. కుల, మతాల పేరుతోమనుషుల మధ్య చీలికలు సృష్టిస్తారని, అలాంటి వారికి మోగన్ భగవత్ మద్దతు ఇస్తాడేమో కానీ, భారత రాజ్యాంగాన్ని, లౌకికవిధానాన్ని, ప్రజాస్వామ్యాన్ని, సమానత్వాన్ని మానవ హక్కులను గౌరవించే భారతీయులు ఎవరు కూడా మోహన్ భగవత్ వ్యాఖ్యలను సమర్థించరని అన్నారు. వివిధ స్థాయిలలో మైనార్టీలరాజ్యాంగ చట్టబద్ధ మైన, హక్కులపై నిరంతరం దాడులు చేయడం, ద్వారా ఎలాంటి హక్కులు వారికి లేకుండా, కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. విదేశీయులుగా అంగీకరిస్తేనే, భారతదేశంలో ముస్లింలు జీవించగలరు అంటూ హెగ్డేవర్, సావర్కర్ ఆర్ఎస్ఎస్ ప్రముఖుల రచనలు ఉన్నాయన్నారు. మతాలు, కులాల మధ్య, ప్రజల మధ్య చిచ్చురేపి రాజకీయ లబ్ధి పొందే వారిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, వారి ఆటలు అరికట్టాలని ప్రజలను కోరారు.

అపోలో ఫార్మసీ ప్రారంభం



ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్ : పాణ్యం నియోజకవర్గ పరిధి కల్లూరు అర్బన్ 35వ వార్డులో అపోలో ఫార్మసీని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు వైసిపి నాయకులు సాపురు వీరయ్య, కార్పొరేటర్ గాజుల శ్వేతారెడ్డి, కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మేంబర్ సాన శ్రీనివాసులు కర్నూలు నగర మార్కెట్ యార్డ్ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, వైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సిసెల్ శివ సందేపోగు, అపోలో ఫార్మసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు వాణి డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్



ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కమిటీ ముద్రించిన రైతు వాణి డైరీ, క్యాలెండర్‌ను గురువారం కర్నూలు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కార్యదర్శి కె.గోవిందు ఆవిష్కరించారని ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ తెలిపారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిర్వహిస్తున్న పోరాటాలు సహేతుకమైనవని అన్నారు. నకిలీ విత్తనాల సమస్య, వివిధ ప్రాజెక్టుల నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోతున్న రైతుల సమస్య, ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా నష్టపోయిన రైతుల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముందుండి పోరాడుతుందన్నారు. అటువంటి సంఘం డైరీ క్యాలెండర్ ముద్రించడం హర్షించదగ్గ విషయమన్నారు. మార్కెట్ అసిస్టెంట్ కార్యదర్శి రెహమాన్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎ.కృష్ణ తాండ్రపాడు సర్పంచి బాలపీర, మాజీ సర్పంచి జి.ఆంజనేయులు, చంద్రబాబు నాయుడు, చాంద్ బాషా, కె. మధు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద కు ఘన నివాళి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : స్వామి వివేకానంద 160వ జయంతిని జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు , చిత్రపటాలకు పూలమాలలు వేసి నవాళ్లి అర్పించారు. ఆయన సమాజానికి, యువతకు చేసిన సందేశాలను వివరించారు. కర్నూలు రాజవిహార్ సర్కిల్‌లోని వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్, ఆయన అనుచరులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన మాట్లాడుతూ 'ఒక ఆలోచనను స్వీకరించండి. దాని గురించే ఆలో చించండి, దాని గురించే కలగనండి. మీ నరనరాల్లో ఆ ఆలోచనను జీర్ణించుకుపోనీయండి. మిగతా ఆలోచనలను పక్కకు పెట్టండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది' అని వివేకానంద స్వామి చెప్పిన మాటలను హఫీజ్‌ఖాన్ గుర్తు చేశారు. వైసిపి నాయకులు మద్దయ్య, కార్పొరేటర్లు విజయలక్ష్మి, వాసు, మాజీ కార్పొరేటర్ మహేష్, కేదార్ నాథ్, లక్ష్మణ్, సూరీడు, రాజేష్, జమ్మన్న, పప్పి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో

కర్నూలు కార్పొరేషన్: స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉన్నత స్థాయికి ఎదగాలని గ్రంధా లయ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్ర బోస్ విద్యార్థులకు సూచిం చారు. కర్నూలు జిల్లా కేంద్ర గ్రంథా లయంలో స్వామి వివేకా నందుని జయంతి సందర్భంగా చైర్మన్ మద్దూర్ సుభాష్ చంద్రబోస్, సెక్రెటరీ కె. ప్రకాష్ స్వామి వివేకా నందుని చిత్ర పటానికి పూలమాల సమర్పిం చారు. జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు దామోదరం, ఉపగ్రంధ పాలకురాలు వి. పెద్దక్కకృమాట్లాడారు.

పత్తికొండలో ...

పత్తికొండ: యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద అని యువ స్పందన సొసైటీ ఉపాధ్యక్షులు లక్ష్మన్న అన్నారు. పత్తికొండ సాయి బాబా దేవాలయం ఆవరణలోని వివేకానంద విగ్రహానికి యువ స్పందన సొసైటీ సభ్యులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కేకును కట్ చేశారు. సొసైటీ 7వ వార్షికోత్సవం సందర్భంగా కర్నూలు నెహ్రూ యువజన కేంద్ర సంగ్ సహకారంతో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.



జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వివేకానందుని చిత్రపటానికి నివాళ్లు అర్పిరిస్తున్న సుభాష్‌చంద్రబోస్

రాజ్‌విహార్ సెంటర్‌లో హఫీజ్‌ఖాన్, ఆయన అనుచులు



ఆయకట్టు కాల్వ 'లీకేజితో కుంటలా బెళగల్ బైపాస్'

రాకపోకలతో వాహనదారుల అవస్థలు

ప్రజాశక్తి-సి బెళగల్

బెళగల్ లోని చెరువు ఆయకట్టు కుడికాల్వ లీకేజితో సి.బెళగల్ బైపాస్ రోడ్డులోకి చేరి కుంటలను తల పిస్తున్నాయి. ఆయకట్టు కాల్వలు ఏళ్ళుగా లీకేజి అవుతున్నా అటు అధికారులు ఇటు ఆర్ అండ్ బి అధికారులు చివరికి నాయకులు పట్టించుకున్నపాపానలేదన్నారు. ఫలితంగా లీకేజి నీళ్లు నిత్యం రోడ్డుపై ప్రవహిస్తూ బురదమయంగా మారడమే కాకుండా ఎక్కువ కాలం నీళ్లు నిలిచి ఉన్న చోటులో కుంటలను తలపిస్తున్నాయి. ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలతో తీవ్ర అవస్థలుపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని ప్రజాసంఘాలు పేర్కొంటున్నాయి.


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

జిఓ 1ని రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ర్యాలీలు, సభలను నిషేధించే చీకటి జిఓ 1ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సిఐటియు మండల కన్వీనర్ బి.రాముడు, నాయకులు బి.గోవర్ధనమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల హక్కులు కాలరాసే జిఓ 1ని రద్దు చేయాలని, రద్దు కోసం పోరాటం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు ఆంథోని, శివలక్ష్మి, గుంటప్ప, రామన్న, నాగలక్ష్మి, సులోచన, రంగ లక్ష్మి, వ్యకాస నాయకులు హనుమంతు, నరసింహులు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** తహశీల్దార్ కార్యాలయం ముందు జిఓ 1ని రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ఆర్ఐ తిక్కస్వామికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.ఉలిగయ్య అధ్యక్షత వహించారు. ఎఐటియుసి తాలూకా కార్యదర్శి పల్లిపాడు టి.లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఎం.గోపాల్, ఎఐవైఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి రాజు, ప్రజా సంఘాల నాయకులు సిద్ధయ్య, ముకప్ప, వీరన్న పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హాజరు పెంచాలి

- ఏపీడీ మల్లేశ్వరి

ప్రజాశక్తి - చిప్పగిరి


నేమకల్లులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ

గ్రామాల్లో ఉపాధి కూలీల హాజరు పెంచాలని ఏపీడీ మల్లేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. గురువారం నగరడోనా, నేమకల్ గ్రామాల్లో ఎపిఒ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలను, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కూలీలను కోరారు. ఏ గ్రామంలో కూడా వలస అనే మాట రాకుండా పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందిని కోరారు. పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కుటుంబానికీ వంద రోజుల పని దినాలు కల్పించాలని సూచించారు. రోజుకు రూ.257 వేతనం అందేలా చూడాలన్నారు. రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించి పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలని చెప్పారు. ఎంపిటిసి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి, రంగస్వామి పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ కుళాయి

- సర్పంచి శివన్న, పంచాయతీ కార్యదర్శి జ్యోతి

ప్రజాశక్తి - నందవరం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచి బి.శివన్న, పంచాయతీ కార్యదర్శి ఎస్.జ్యోతి తెలిపారు. గురువారం పెద్దకొత్తిలి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఎ - ఎస్‌వైఎ టీం లీడర్ కె.గోరంట్ల మాట్లాడారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ప్రారంభించినట్లు తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ నీటి, పారిశుధ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఐఎస్ఎ - ఎస్‌వైఎ సిబ్బంది ఎల్.మునీర్ అహ్మద్ బాషా (ఐఈసీ), బి.వీరేష్ (ఎస్‌డి), రాఘవేంద్ర (ఫెసిలిటేటర్) పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి'

ఆదోనిరూరల్ : ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఎపిటిఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షులు మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అర్హత ఉన్న ఎస్‌జిటిలకు పదోన్నతి కల్పించి ఉన్నత పాఠశాలలో అవసరమైన పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు రఘురామయ్య, ఎపిటిఎఫ్ నాయకులు వెంకటేశులు, తిక్కస్వామి, పార్థసారథి, రామసుబ్బారెడ్డి, రాఘవేంద్ర, భీమన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - దేవనకొండ

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం మండలంలోని ఐరన్ బండ బి సెంటర్, గుమ్మరాళ్ల గ్రామాల్లో సర్పంచి భాగ్యమ్మ, వైసిపి నాయకులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో మంత్రి ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలతో చర్చించారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామస్తులు కోరారు. గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షలతో వాటి నిర్మాణాలను పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. ప్రజల ప్రశాంత జీవనానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. తహశీల్దార్ సుదర్శనం, ఎంపిడిఒ గౌరీ దేవి, ఎఒ సురేష్ బాబు, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త లుమాంబ, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఎల్‌కె.శ్రీనివాసులు, పల్లెదొడ్డి చంద్రన్న, కొత్తపేట బాబు, పాలకుర్తి ప్రతాప్, తిరుమలేష్ నాయుడు, లక్ష్మన్న, ప్రకాశం పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరాం

18న ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈనెల 18న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, పట్టణ నాయకులు అజిత్, మండల నాయకులు వీరేంద్ర తెలిపారు. గురువారం ఆర్ఎంకె కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఆశ లుక్మాన్ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్ష రాసే వారిలో భయాన్ని పోగొట్టడానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు బృందం ఆధ్వర్యంలో ఈ మోడల్ పేపర్లు తయారు చేసినట్లు తెలిపారు. ఎంతవరకు చదువుకున్నామనే ఉద్దేశంతో నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపడం కోసం ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. పరీక్ష ఫీజు రూ.100 ముందుగా చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. పరీక్ష ఆర్ఎంకె కోచింగ్ సెంటర్‌లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఉంటుందన్నారు. ఇతర వివరాలకు సురేష్ : 9550487278, అజిత్ : 9182007262, వీరేంద్ర : 9392941602 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.


గోడపత్రికను విడుదల చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆదోని ఇన్‌ఛార్జీ ఎన్.మల్లప్ప ఆవిష్కరించారు. 2023వ సంవత్సరంలో ఆదోని నియోజకవర్గ ప్రజలకు, రైతులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీ తరఫున ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆధిపత్యం కోసమే...

- శివకుమార్ గౌడ్ దారుణ హత్య
- పాత కక్షలూ మరో కారణం
- ఐదుగురు నిందితులు అరెస్టు
- వేటకొడవళ్లు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- డీఎస్పీ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ఆధిపత్యం కోసమే శివకుమార్ గౌడ్‌ను దారుణంగా హత్య చేశారని, ఈ కేసులోని ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం డీఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను, వారి నుంచి స్వాధీనం చేసుకున్న వేట కొడవళ్లను, సెల్ ఫోన్లను, ద్విచక్ర వాహనాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ఈనెల 7న కౌతాళం మండలం పాత కుంబాలనూర్ గ్రామ శివారులో ఈడిగ శివకుమార్ గౌడ్‌ను హత్య చేశారని తెలిపారు. కేసులో ప్రధాన నిందితులు రామన్న గారి బసన్న గౌడ్, హరిజన దేవన్న, హరిజన రాము, హరిజన ముదియప్ప, రామన్న గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కౌతాళం మండలం నదీచాగి గ్రామానికి చెందిన రామన్న గౌడ్ గ్రామంలో ఓ ప్రధాన పార్టీలో కొనసాగుతున్నారని, ఇతనికి అనుచరునిగా ఈడిగ శివకుమార్ గౌడ్ ఉంటూ రాజకీయాల్లో తిరిగేవారని వివరించారు. ఈ ఇద్దరు కలిసి 2015లో పొలం విషయంలో అదే గ్రామానికి చెందిన డీలర్ ఈరన్న హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్నారని తెలిపారు. ఈ కేసును పెద్ద మనుషుల సమక్షంలో కొంత డబ్బు ఒప్పందం కుదుర్చుకుని (ఇందులో సగభాగం రామన్న గౌడ్ మిగిలిన సగభాగం మృతుడు శివకుమార్ గౌడ్ ఇవ్వాలని) రాజీ చేసుకున్నారని చెప్పారు. ఈ విషయంలోనే రామన్న గౌడ్‌కు, శివకుమార్ గౌడ్‌కు మనస్పర్థలు వచ్చి రాజకీయంగా, వ్యక్తిగతంగా కక్ష పెంచుకున్నారని తెలిపారు. 2020లో రామన్న గౌడ్ అనుచరుడైన హరిజన దేవన్నపై శివకుమార్ గౌడ్ కత్తితో దాడి చేశారని చెప్పారు. ఈ ఘటనపై కౌతాళం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో వారి మధ్య కక్షలు మరింత పెరిగాయని తెలిపారర. దీనంతటికీ కారణం రామన్న గౌడ్ అని శివకుమార్ గౌడ్ భావించి ఎలాగైనా రామన్న గౌడ్‌ను హత్య చేయాలని 2021 నవంబర్‌లో కర్ణాటకలోని సిరుగుప్ప తాలూకా హచ్చోల్లి పోలీసు స్టేషన్ పరిధిలో రామన్న గౌడ్ వాహనంపై దాడి చేశారని చెప్పారు. ఆ దాడిలో వాహనంలో రామన్న గౌడ్‌కు బదులుగా అతని సోదరుడు బసవన్న గౌడ్ ఉండడం వల్ల అతన్ని కొట్టి వదిలిపెట్టారని తెలిపారు. హచ్చోల్లి పోలీసులు శివకుమార్ గౌడ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. మరోసారి 2022 జూన్‌లో శివకుమార్ గౌడ్ కర్ణాటక రాష్ట్రంలోని మాన్వికి చెందిన గ్యాంగ్‌తో సుఫారీ మాట్లాడుకొని రామన్న గౌడ్‌ను హత్య చేసేందుకు పథకం వేశారని తెలిపారు. అప్పట్లో కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, పోలీసులు చాకచక్యంగా ఆ గ్యాంగ్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపారన్నారు. తర్వాత రాజకీయంగా ఇద్దరూ ఒకే పార్టీలో ఇమడలేక 2022 ఆగస్టులో శివకుమార్ గౌడ్ మరో పార్టీలోకి మారారని తెలిపారు. అప్పటి నుంచి శివకుమార్ గౌడ్, రామన్న గౌడ్‌కు పోలీసులు అనేక సార్లు కౌన్సెలింగ్ ఇచ్చారని చెప్పారు. నదీచాగి గ్రామంలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు పికెట్ కూడా నిర్వహిస్తూ రెండు గ్రూపులపై ప్రత్యేక దృష్టిని ఉంచినట్లు తెలిపారు. వ్యక్తిగత కక్షల నేపథ్యంలో శివకుమార్ గౌడ్‌ను ఈనెల 7న గ్రామ శివారులో కల్లు దుకాణం వద్ద మూకుమ్మడిగా దాడి చేసి కళ్లలో కారం పొడి కొట్టి వేట కొడవళ్లతో నరికి చంపి కర్ణాటక రాష్ట్రం మాన్వికి పారిపోయారని చెప్పారు. మృతుని కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం ఆదోనిలో లాయర్‌ను కలిసేందుకు వస్తుండగా కోసిగి పోలీసులు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి వేటకొడవళ్లు, రెండు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ప్రత్యేక దృష్టి పెట్టి నిందితులను అరెస్టు చేయించారని చెప్పారు. కోసిగి సిఐ ఎలీషా వలీ, కౌతాళం, కోసిగి ఎస్ఐలు నరేంద్ర కుమార్ రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.


నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీఎస్పీ


భోగి మంటలు వేసి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

దీక్షా కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని దీక్షా జూనియర్ కళాశాలలో సిఇఒ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. దీక్షా జూనియర్ కళాశాల విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఇఒ తిరుమలరెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండగ భారతీయులకు సిరులు తెస్తుందని తెలిపారు. సంక్రాంతి పండగను భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారని గుర్తు చేశారు. ప్రిన్సిపల్ మునిస్వామి, అకాడమిక్ కో ఆర్డినేటర్ మాధవిలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసుధర్మేంద్రతీర్థుల ఆరాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో శ్రీసుధర్మేంద్రతీర్థుల ఆరాధనను వైభవంగా నిర్వహించారు. గురువారం శ్రీమఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుధర్మేంద్రతీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసీ అర్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు శ్రీసుధర్మేంద్రతీర్థుల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఈశ్వరప్ప

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు ఈశ్వరప్ప గురువారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.


పిల్లల బరువును పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ ప్రసూన

అంగన్వాడీల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని కుందనకుర్తి గ్రామంలో గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. పిల్లలు మంచి ఎదుగుదలతో ఉండాలంటే రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. రోజూ ఆకుకూరలతో కూడిన భోజనం అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి తినాలని సూచించారు. అనంతరం 1వ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల అటెండెన్స్ రికార్డులను, మెనూ ప్రకారం వంటను పరిశీలించారు. ఆయా లేకున్నా సంతృప్తికరంగా పనులు చేస్తున్నారని అంగన్వాడీ టీచర్‌కు కితాబు ఇచ్చారు. అంగన్వాడీ టీచర్లు విశాలాక్షి, నిర్మల, ఆయాలు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

క్షయవ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స విధానంపై డాక్టర్ షేకున్ భాను, డాక్టర్ ఈశ్వర్, ఎంపిహెచ్ఎస్ బాబురాజు అవగాహన కల్పించారు. గురువారం ఆదోనిలోని అరుణ్‌జ్యోతి నగర్, ఇందిరా నగర్, శంకర్ నగర్ యుపిహెచ్‌సిలను సందర్శించి వ్యాధిగ్రస్తులను పరీక్షించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్షయవ్యాధి నిర్మూలనకు కలిసికట్టుగా పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆర్‌టిపిసిఆర్ వంటి ఆధునిక పరీక్ష విధానంతో క్షయవ్యాధిని తొలిదశలో నిర్ధారించవచ్చని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, సమయానికి మందులు వాడడం వల్ల వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేలు నిర్వహించి, గళ్ల పరీక్షలతో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు.

మండలంలో 4 సీజనల్ హాస్టళ్లు : ఎపిఎం

ప్రజాశక్తి-కోసిగి రూరల్

కోసిగి మండలంలో నాలుగు సీజనల్ హాస్టళ్లను ప్రారంభించినట్లు ఎపిఎం సత్యమ్మ తెలిపారు. గురువారం గ్రామంలోని చాకలి గేరి, ఆది ఆంధ్ర పాఠశాలలో, మండలంలోని ఐరనగల్, కందుకూరు గ్రామాల్లో ఎంపిపి పెండేకల్ ఈరన్న అధ్యక్షతన, వైసిపి మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, ఐరనగల్ సర్పంచి రామాంజనేయులు ఆధ్వర్యంలో సీజన్ హాస్టళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఉండే చదువుకునే పిల్లలు, ఎవరూ లేని పిల్లలు వలస వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసిందన్నారు. వలస వెళ్లే తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్ద కాకుండా సీజనల్ హాస్టల్‌లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సీజనల్ హాస్టల్‌లో చదువుతో పాటు అన్ని వసతులూ ఉంటాయని తెలిపారు. ఈ సీజనల్ హాస్టళ్లను గ్రామాల్లో ఉన్న పొదుపు గ్రూపు సభ్యులు నడుపుతారని చెప్పారు. వైసిపి నాయకులు నాగేష్, వెలుగు సిసి సౌజన్య, సిఆర్‌పి అనంతరాం పాల్గొన్నారు.


సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి ఈరన్న

నేటి యువత దేశ భవిష్యత్తు దిక్సూచీలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

నేటి యువత దేశ భవిష్యత్తు రూపురేఖలు మార్చే దిక్సూచీలని, స్వామి వివేకానంద యువతను మేల్కొలిపే మాటలతో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. గురువారం వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రసంగాలతో విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంపొందించారన్నారు. దేహం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వకుండా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నేటి యువతపై ఉందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, భరత్ కుమార్, గౌస్, గణేష్, నాగార్జున, శివ, నరేష్, రాజు, పవన్, సత్య పాల్గొన్నారు. పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతిలో భాగంగా యువజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడారు. యువత క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. రాజనీతి శాఖ అధిపతి డాక్టర్ అయ్యప్ప, డాక్టర్ బాలస్వామి, యుగంధర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటరామి రెడ్డి, గోపాల్ రెడ్డి, విరుపాక్షప్ప, ఈరన్న పాల్గొన్నారు. **దేవనకొండ** ఎఫ్ఆర్ హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. పులికొండ రామాంజనేయులు, మద్దిలేటి స్వామి, శ్రీనివాస యాదవ్, హనుమంతు, శివాజీ, భీమేష్, కౌలుట్ల, సమరత ఫౌండేషన్ వీరేష్, మల్లికార్జున రెడ్డి, రంగన్న, రంగస్వామి, రవికుమార్ పాల్గొన్నారు. **హోళగుంద** సీజనల్ హాస్టల్‌లో స్వామి వివేకానందుని జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ చిన్నహ్యాట నాగరాజు, కార్యకర్తలు సోహెబ్, దుర్గయ్య, రాజా పాల్గొన్నారు.

క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

- వైసిపి నాయకులు

ఎమ్మిగనూరు : క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని, మహిళలు క్రీడల్లో రాణించాలని వైసిపి సీనియర్ నాయకురాలు కె.నిరుపమారెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా వైయస్ఆర్ అంతర్ రాష్ట్ర మహిళా ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, జాతీయస్థాయిలో ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, కబడ్డీ ఆర్గనైజర్ రామకృష్ణ, అంజి, రామాంజిని, మెప్మా జిల్లా సమాఖ్య అధ్యక్షులు హేమలత రెడ్డి, మహిళా అధ్యక్షులు అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నిరుపమారెడ్డి

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

- కమిషనర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

తొలగించిన ప్రతి పింఛన్‌నూ పునరుద్ధరించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్, టిడిపి పట్టణ నాయకులు కలీముల్లా, సుందర్ రాజు, బందే నవాజ్, దాదా, కటారి రాజేంద్ర డిమాండ్ చేశారు. గురువారం టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. **గోనెగండ్ల**లోని టిడిపి కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ఎంపిడిఒ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ నిరసన చేపట్టి, కార్యాలయ అధికారి బాబా భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, కులుమాల రాముడు, రంగస్వామి నాయుడు, కొత్తింటి ఫక్రుద్దీన్, గాజులదిన్నె సంజన్న, మదీన, నూర్ అహ్మద్, అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్, మిన్నెల్లా, మల్లకల్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు


గోనెగండ్లలో వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఆదోని క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్, చంద్రకాంత్ రెడ్డి

సంక్రాంతి పండగ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాలతో వైసిపి యువ నాయకులు వై.జయ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోటీలను ప్రారంభించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ మైదానంలో డిఎఎస్ లెవెన్, ఎస్‌కెవై లెవెన్ ఆదోని ఛాంపియన్ ట్రోఫీని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైసిపి గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పోటీలను క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు. జాతీయ క్రికెట్‌లో ఆడుతున్న పట్టణానికి చెందిన అంజలి శర్వాణిని చూసి ప్రతి ఒక్కరూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఉత్తమ ప్రదర్శనతో జిల్లాస్థాయి, రంజి ట్రోఫీ, జాతీయ స్థాయిలో ఆదోనికి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో దాదాపు 48 జట్లు పాల్గొన్నాయి. అజీమ్, చాంద్ బాష పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- జిఓ 1ని రద్దు చేయాలి - సిఐటియు నాయకులు


ప్రజాశక్తి - హోళగుంద

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, జిఓ 1ని రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు కోరారు. గురువారం హోళగుంద బస్టాండ్‌లోని నాగప్ప కట్ట ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ హాజరయి మాట్లాడారు. ఈనెల 18న జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, స్వచ్ఛభారత్ కార్మికులు, పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆశా, అంగన్వాడీ వేతనాలు, భద్రత, వారిపై వేధింపులు, దాడులకు వ్యతిరేకంగా మండలాల్లో పోరాటాలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జిఓ 1ని రద్దు చేయాలని కోరారు. అనంతరం బస్టాండ్‌లో జిఓ కాపీలను దహనం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు కట్టప్ప, నాగరాజు, షణ్ముఖ, పొన్నూరు స్వామి, మహానంది, వెంకటేష్ పాల్గొన్నారు.

అద్దె పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

ప్రజాశక్తి - ఆదోని


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు కల్పించే వసతి గృహాల అద్దె పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. బిజెపి నాయకులు మహదేవ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బిజెపి అన్య భాష కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, న్యాయవాది లోకేష్ కుమార్, జిల్లా కార్యదర్శి నాగరాజు గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగార్జున, యువ మోర్చా నాయకులు శ్రీనివాస్ ఆచారి, శ్రీకాంత్, అజయ్, బాలాజీ, నాగేష్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య గొంతు నొక్కేందుకే జిఒ 1 : టిడిపి

ప్రజాశక్తి - పాణ్యం

ప్రజాస్వామ్య గొంతు నొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1ను హైకోర్టు జనవరి 23 వరకు సస్పెండ్ చేయడం స్వాగతిస్తున్నామని టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి లాయర్ బాబు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 1 వైసిపికి వర్తించకుండా ప్రతిపక్ష పార్టీలకే వర్తించేలా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం దారుణమన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి ఘోర పరాజయం తప్పదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక జీవోలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

ఉగాదికల్లా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రుద్రవరం

జగనన్న కాలనీలలో ఉగాది నాటికల్లా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయాలని తహశీల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన రెడ్డి, హౌసింగ్ డిఈ నాగరాజులు తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇంటి నిర్మాణాలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఇంటి నిర్మాణాలు మొదలుపెట్టిన వారివి వేగవంతం చేయాలని సూచించారు. నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు వెంటనే చేపట్టేలా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆయా సచివాలయాల కార్యదర్శులు, ఇంజనీర్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా త్యాగరాజ స్వామి ఆరాధనోత్సవాలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గాయత్రి మాత ఆలయంలో కొలువుదిరిన త్యాగరాజ స్వామి చిత్రపటానికి షోడ శోపచార పూజలు, విశేష అర్చన నిర్వహించారు. సాయంత్రం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి నుండి గాయత్రీ మాత ఆలయం వరకు త్యాగరాజ స్వామి చిత్రపటానికి గ్రామోత్సవం నిర్వహించారు. బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సు, బైకు ఢీ - ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండలంలోని కరివేన గ్రామ పరిధిలో ఆర్‌టిసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ముగ్గురు యువకులకు తీవ్రగాయాలైన ఘటన చోటుచేసుకుంది. గురువారం కరివేన గ్రామానికి చెందిన మహేశ్, ఎం వెంకటరమణ, సుబ్బన్నలు ఆత్మకూరు నుండి తమ గ్రామానికి బైక్‌పై వెళుండటంతో కర్నూలు నుండి ఆత్మకూరుకు వస్తున్న బస్సు బైక్‌ను ఢీకొంది. దీంతో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ప్రభుత్వ వైద్య శాలలో ప్రాథమిక వైద్యాన్ని అందించి, మెరుగైన వైద్యం కోసం కర్నూల్ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును నిర్వహిస్తున్నారు.

చెంచు కాలనీలో మొబైల్ ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి - చాగలమర్రి

పట్టణంలోని చాగలమ్మ, చెంచు కాలనీల్లో గురువారం మొబైల్ ఆధార్ క్యాంపు నిర్వహించారు. ఎంపిడిఒ చంద్రశేఖర్ స్థానిక కాలనీలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నాగేంద్రయ్య, ఈవో సుదర్శన్ రావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బోటు ద్వారా ప్రయాణికులకు తరలిస్తే చర్యలు

ప్రజాశక్తి - పగిడ్యాల

కృష్ణా నది శ్రీశైలం బ్యాక్ వాటర్‌లో బోట్లలో అవలివడ్డుకు ప్రయాణికుల ను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ భారతి, ఎంపిడిఒ వెంకటరమణ, ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున జాలర్లకు,బోటు నడిపే వారిని హెచ్చరించారు. గురువారం మండలంలోని మూర్వకొండ ఘాట్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం సింగోటం జాతరకు నదిపై నుంచి బోటులో ప్రయాణికులను తరలించరాద న్నారు. ఈ నెల 14 నుంచి 19వ తేది వరకు సింగోటం జాతరకు నదిపై నుంచి వెల్లకుండా బోటు ద్వారా ప్రయాణికుల తరలించడం నిషేంధిం చామన్నారు. జాతరకు వెల్లాల్సిన ప్రజలు బస్సు మార్గం నుంచి సింగోటం జాతరకు వెళ్లాలని సూచించారు.

వసంత పంచమి వేడుకల సమావేశానికి

ఉన్నత స్థాయి అధికారులు గైర్హాజరు

- కిందిస్థాయి అధికారులతో తూతూ మంత్రంగా సమావేశం

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొలనుభారతి క్షేత్రంలో నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమావేశానికి ఉన్నతస్థాయి అధికారులు గైర్హాజర్ అయ్యారు. దీంతో వసంత పంచమి వేడుకల సమావేశం తూతూ మంత్రంగా కింది స్థాయి అధికారులతో ముగిసింది. ఈనెల 26వ తేదీ నుండి కొలనుభారతి క్షేత్రంలో జరగనున్న వసంత పంచమి వేడుకల సందర్భంగా గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆర్‌డిఒతో పాటు మండలంలో ఉన్న కీలక స్థాయి అధికారులు సమావేశానికి గైరాజరయ్యారు. రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవాలయం కొత్తపల్లి మండలం శివపురం గ్రామ శివారులో వెలసిన కొలను భారతి క్షేత్రం. ఈ క్షేత్రంలో అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ప్రతి సంవత్సరం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతాయి. ప్రతి సంవత్సరం వసంత పంచమి వేడుకలకు రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనేవారు. ఈ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని సంకల్పంతో జిల్లా స్థాయి అధికారులు మొదలుకొని మండల స్థాయి అధికారులు అందరు కలిసి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసుకొని సౌకర్యాలను అన్ని కల్పించి విజయవంతం చేసేవారు. ప్రస్తుతం ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రజా ప్రతినిధులు మొదలుకొని అధికారులు కూడా హాజరు కాకపోవడంపై వచ్చే ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తారని భక్తులు చర్చించుకుంటున్నారు. దీంతో 3 గంటలకు ప్రారంభం కావలసిన సమావేశం 4 గంటలకు ప్రారంభమై కనీసం 30 నిమిషాలు జరగకపోవడంపై పలువురు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆలయ ఈవో మోహన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలు శాఖల అధికారులు మాట్లాడుతూ తమ శాఖ పరిధిలో వసంత పంచమి వేడుకలకు ఎలాంటి నిధులు లేవని సమావేశంలో చెప్పడంపై భక్తులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో శివపురం సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, డిప్యూటీ తహశీల్దార్ మనోహర్, అగ్నిమాపక సిఐ భీముడు నాయక్, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వర రెడ్డి, ఏఎస్ఐ రామ్నాథ్, అధికారులు ఉన్నారు.



ఉన్నతాధికారుల గైర్హాజరుతో ఖాళీగా ఉన్న కుర్చీలు

మార్చికల్లా గృహ నిర్మాణలు పూర్తి చేయాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పగిడ్యాల

ఈ సంవత్సరం మార్చి నాటికి జగనన్న కాలనీల్లోని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని ఎంపిడిఒ వెంకటరమణ లబ్ధిదారులకు సూచించారు. గురువారం మండలంలోని ప్రాతకోట గ్రామంలోని జగనన్న కాలనీల్లోని గృహ నిర్మాణలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడారు. లబ్దిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి నిర్మాణం పనుల పూర్తి చేయాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే ఇసుక, సిమెంటు,ఐరన్ గృహ నిర్మాణాలకు అవసరమై ముడి సరుకులను ఉపయోగించి నిర్మాణలు పూర్తి చేయాలన్నారు. అనంతరం ప్రాతకోట గ్రామంలోని అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర ఆలయాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. తిరుణాల జరుగుతుండంతో పారిశుద్ద పనులను మంచి నీటి వసతి కల్పించాలని సర్పంచు శేషమ్మకు, కార్యదర్శికి సమతయశోదరలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ భారతి, ఇఒఆర్‌డి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండలంలోని పార్నపల్లి గ్రామంలో జగనన్న పక్కా గృహాల లబ్ధిదారులు నిర్మాణాలు వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో వాసుదేవగుప్త కోరారు. గురువారం పారంపల్లె సచివాలయంలో అధికారులు, వాలంటీర్లు లబ్ధిదారులతో గృహాలను ఉగాదిలోగా నూరు శాతం నిర్మాణాలు పూర్తి చేయించేందుకు కృషి చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి వెంకట్రాముడు, హౌసింగ్ ఏఈ సుంకిరెడ్డి, వీఆర్వో తిరుపాల్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహార పత్రం అందజేత

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ 29వ వార్డు 74వ సచివాలయం పరిధిలో వైఎస్‌ఆర్ బీమా పరిహార పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు కార్పొరేట్ సంగాల సుదర్శన్ రెడ్డి గురువారం అందజేశారు. మృతురాలు షేక్ షెహరభానుకు వైఎస్ఆర్ బీమా ఉండటంతో నామిని షైక్ యాస్మిన్‌కు రూ.ఒక లక్ష పరిహరాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంగాల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ బీమా ఉపయోగకరమన్నారు. బాధిత కుటుంబాలకు పరిహార సొమ్ము ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు భూపాల్‌రెడ్డి, రాజు, నాయకులు రత్నం, హుస్సేన్ ఆలం, వెల్ఫేర్ సెక్రటరీ మధుకుమార్, వాలంటీర్ మహాదేవి తదితరులు పాల్గొన్నారు.



చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆవుల ప్రతాప్

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి మండల చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆవుల నరసింహ ప్రతాప్‌ను ఎన్నుకున్నట్లు ఆళ్లగడ్డ తాలుకా అధ్యక్షుడు చిన్న పెద్దయ్య గురువారం తెలిపారు. ఆవుల నరసింహ ప్రతాప్ మాట్లాడుతూ చిరంజీవి చేస్తున్న సామాజిక కార్యక్రమాలు,సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతామని తెలియజేశారు.



ప్రతాప్

రహదారి నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల దేవస్థానం ప్రధాన ఆలయానికి తూర్పు భాగంలో ఎదురుగా రోడ్డు నిర్మాణం తలపెట్టిన శివం రోడ్డుకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న గురువారం భూమి పూజ నిర్వహించారు. నిర్మాణం పూర్తయిన వెంటనే ప్రభోత్సవం రథోత్సవంను భక్తులు వీక్షించేందుకు గ్యాలరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈవో అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రామకృష్ణ, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు హనుమంతు నాయక్, తన్వీ, ధర్మరాజులు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలన

ప్రజాశక్తి - మిడుతూరు

మిడ్తూర్ 1, బైరాపురం, జలకనూరు జగనన్న కాలనీ లేఔట్లల్లో నియోజకవర్గ హౌసింగ్ ప్రత్యేక అధికారి రఘురాం ఇళ్ల నిర్మాణాలను గురువారం పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఉగాది లోపు అధిగమించాలని, లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇళ్లు మంజూరై 2 సంవత్సరాలు పూర్తయినా కూడా ఇంకా బేస్మెంట్ స్థాయిలో ఉండి పోయిన లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి వెంటనే మొదలు పెట్టేలా చూడాలన్నారు. ఆర్థిక ఇబ్బందులున్న వారికి పొదుపు సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలన్నారు. ప్రత్యేక అధికారి వెంట హౌసింగ్ డీఈఈ, ఏఈ ఉన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల కళాశాల ఏర్పాటు చేయాలి : కౌన్సిలర్ కృష్ణ

ప్రజాశక్తి - నందికొట్కూరు

నాయి బ్రాహ్మణుల కళాశాలను నందికొట్కూర్‌లో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్ అల్లూరు కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోనే త్యాగరాజ స్వామి ఆలయంలో ఆరాధన ఉత్సవం వైభవం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ కృష్ణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు నంద్యాలలోని నందికొట్కూరులో అధికంగా ఉన్నారన్నారు. జిల్లాలలో నాయి బ్రాహ్మణుల కళాకారులకు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా తరపున నాయి బ్రాహ్మణుల కళాకారుల కళాశాల ను నందికొట్కూరులో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం ప్రెసిడెంట్ దామగట్ల స్వాములు, పెద్ద రత్నం, శ్రీనివాసరావు, నాగరాజు, మల్లికార్జున,రమణ, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.



పిఆర్ఎస్ఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆర్‌పిఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరణ చేశారు. జిల్లా అధ్యక్షుడు నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాములు, జెనిత్ కోచింగ్ సెంటర్ అధినేత ఖాన్ పాల్గొని మాట్లాడారు. రాయలసీమ అనేక రకాలైన విద్యారంగ సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి పోరాటాలు చేయాలన్నారు. యువత ఉపాధి కోసం పరిశ్రమలు ఏర్పాటు హైకోర్టు, న్యాయ విశ్వవిద్యాలయం సాధనకు అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థలు కోసం నీటి ప్రాజెక్టులకు పోరాటాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు, జిల్లా కార్యదర్శి బాలు, అంజి తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎస్ఎఫ్ఐ గోడ కేలండర్ లు విడుదల

ప్రజాశక్తి-మద్దికెర

మండల కేంద్రమైన మద్దికెరలో గురువారం ఎస్ఎఫ్ఐ నూతన సంవత్సర గోడ క్యాలెండర్లను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, ఎస్ఎఫ్ఐ నాయకులు నీలకంఠ, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థలను సీజ్ చేయాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

సంక్రాంతి సెలవు దినాల్లో కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న నారాయణ స్కూల్స్‌ను సీజ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు అఖండ ఉపాధ్యక్షుడు రమణ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని నారాయణ స్కూల్ ఎదుట పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి అధిక ఫీజులతో అధిక ఒత్తిడి గురి చేస్తూ ర్యాంకులు, పేరు కోసం రక్తాన్ని పీడిస్తున్నటువంటి కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యాధికారుల స్పందించకుండా సెలవు దినాల్లో కూడా స్కూల్ పెట్టుకున్న విద్యాధికారులు పట్టించుకోవడం లేదన్నారు.



నిధులు దారి మళ్లించిన వైఎస్.జగన్



పగిడిరాయి కొత్తూరులో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో నాయకులు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలం పరిధిలోని పగిడిరాయి కొత్తూరు గ్రామంలో గురువారం ఇదేమిఖర్మ కార్యక్రమం మాజీ టిడిపి మండల కమిటీ అధ్యక్షులు శివరాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి,మైనారిటీని నిధులన్నిటిని దారి మళ్ళించారన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ నిధులను కూడా వాడుకోవడం మరి దారుణమన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామపంచాయతీని నిర్వీర్యం చేస్తున్నారని, ఆయన తమ ఆందోళన వెలబుచ్చారు. ఇలాగే కొనసాగితే గ్రామపంచాయతీ కార్యాలయాలు మూతపడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చక్రపాణి, నాగరాజు, ఆనందు,లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతో చెత్తరహిత నగరం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడంలో ప్రజలు భాగస్వాములు కావాలని డిప్యూటీ కమిషనర్ ఎస్‌వి. రమాదేవి కోరారు. గురువారం నగరపాలక సంస్థ సమావేశం మందిరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ లో భాగంగా వివాహ కార్యక్రమాలు, ఫంక్షన్స్ , వినోద కార్యక్రమాలలో ఎక్కువగా చెత్త ఉత్పత్తి కాకుండా ఉండుటకు గాను నగర ప్రజలకు అవగాహన కల్పించుటలో భాగంగా జీరో వేస్ట్ కార్యక్రమాలను కర్నూలు నగర పాలక సంస్థ ప్రోత్సహిస్తోంది. ఈ జీరో వేస్ట్ కార్యక్రమంలో భాగంగా నియమాలను పాటిస్తూ, పై కార్యక్రమాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను ఉపయోగించకుండా కేవలం స్టీల్ సామాన్లు మాత్రమే ఉపయోగించి కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తదుపరి వచ్చిన చెత్తను కూడా కంపోస్ట్ (ఎరువు) గా తయారు చేసుకోవాలని తెలిపారు. ఇందులో భాగంగా గురువారం కర్నూలు నగర పాలక సంస్థ వారు కౌన్సిల్ మీటింగులలో అధికారులు, సిబ్బంది వారు నిర్వహించిన వివాహ కార్యక్రమాలలో భాగంగా జీరో వేస్ట్‌ను పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. కర్నూలు నగరం నందలి వివాహ కార్యక్రమాలు, ఫంక్షన్స్ , వినోద కార్యక్రమాలలో చెత్త ఉత్పత్తి కాకుండా జీరో వేస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించుటకు గాను కర్నూలు నగర పాలక సంస్థ పూర్తిగా సహకరిస్తుందని తెలిపారు. కర్నూలు నగర ప్రజలు జీరో వేస్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించిందని, తమ వంతు సహకారం అందించి కర్నూలు నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుటలో భాగస్వాములు కావాలని కోరారు.



చిక్కీలు గుడ్లు అందుబాటులో పెట్టుకోవాలి

కర్నూలు కలెక్టరేట్ : విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలులో భాగంగా చిక్కీలు, గుడ్లు తప్పనిసరిగా అందుబాటులో పెట్టుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట రంగారెడ్డి , అసిస్టెంట్ డైరెక్టర్ సామ్యూల్ పాల్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు మాత్రం తప్పనిసరిగా పాఠశాలలు తెరిచే నాటికి గుడ్లు చిక్కిలు అందుబాటులో ఉండాలన్నారు.

నేడు సంక్రాంతి ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నగరంలోని సలాం ఖాన్ ఎస్‌టియు భవన్ లో శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థి నులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యర్శులు ఎస్. గోకారి, టికె.జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేస్తామ తెలిపారు.

మాదారి మాదాసి కురువ సంఘం 2023 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పత్తికొండ

ఎస్‌సి సర్టిఫికెట్లు సాధించేంతవరకు పోరాటం చేస్తామని మాదాసి మాదారి కురువ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ సోమ లింగం అన్నారు. గురువారం పత్తికొండ మాదాసి మాదారి కురువ సంక్షేమ సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కెఎల్ సోమలింగం మాదాసి మాదారి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షులు రాముడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బొంబాయి సుధాకర్, తాలూకా గౌరవాధ్యక్షులు మంకె లక్ష్మన్న, తాలూకా అధ్యక్షులు కెపి బ్రహ్మయ్య తాలూకా ప్రధాన కార్యదర్శి జె .కోటిలింగప్ప, పత్తికొండ మండల కమిటీ ఉపాధ్యక్షులు చిన్నహుల్తి అంజనేయ, ప్రధాన కార్యదర్శి పందికోన శీను, కోశాధికారి రాఘవేంద్ర, క్రిష్ణగిరి మండల అధ్యక్షులు కెవై. లచ్చప్ప, తుగ్గిలి మండల గౌరవ అధ్యక్షులు బిజ్జె లింగప్ప, తుగ్గలి మండల అధ్యక్షులు రాతన నరేష్, హోసూరు హరి పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మాదారి మాదాసి కురువ సంఘం నాయకులు



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బివై. రామయ్య,

రూ.1.22 కోట్ల అభివద్ధి పనులను శంకుస్థాపన

ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బివై. రామయ్య,

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

నగరంలోని పలు వార్డుల్లో రూ.1.22 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, మేయర్ బివై. రామయ్య శంకుస్థాపనలు చేశారు. 45వ వార్డులో రూ.76.30 లక్షలతో, 12వ వార్డులో రూ.23.03 లక్షలతో, 52వ వార్డులో రూ.23.00 లక్షలతో రోడ్డు, డ్రైనేజీ కాలువలకు మేయర్, ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేను స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాణిక్యమ్మ, కో ఆప్షన్ మెంబర్లు నయీం పాషా, మేరి, ఎస్ఇ శేషసాయి, ఎంఇ షాకీర్, డిఇలు గోపాల కృష్ణ, నరేష్, రాజశేఖర్, ఎఇలు దినేష్, రాచయ్య తదితరులు వైసిపి ఎస్‌సి సెల్ విభాగం జిల్లా కార్యదర్శి నాయకల్లు ప్రసాద్, డివిఎంసి సభ్యులు ప్రభుదాస్ నాయకులు చాట్ల నవీన్, జమ్మన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.



సచివాలయం-1లో ఆధార్ సేవలను వినియోగించుకోవాలి


ప్రజాశక్తి- సి బెళగల్

సచివాలయం-1 లోనే ఆధార్ సేవలను వినియోగించుకోవాలని ఎంపిడిఒ రాముడు సి.బెళగల్ లోని ప్రజలకు తెలిపారు. గురువారం తనిఖీ చేపట్టి సిబ్బంది హాజరును, ఆయా రికార్డులను పరిశీలించారు. ఇక్కడే ఆయా రకాల ఆధార్ సేవలపై ప్రజలకు అవగాహన విస్తృతం చేయాలని సిబ్బందితో పేర్కొన్నారు. సచివాలయంలో ఆయా సేవలను సక్రమంగా అందించాలని సూచించారు.

ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రతి రైతు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని పత్తికొండ వ్యవసాయ అధికారి వెంకట్ రాముడు అన్నారు. గురువారం పత్రికా విలేకరులతో వెంకట్ రాముడు మాట్లాడుతూ పంట వేసిన ప్రతి రైతు ఇకెవైసి చేయించుకోవాలన్నారు. ఈనెల 15 వరకు గడువు ఉందని తెలిపారు. ఇకెవైసి చేయించుకోవడం వల్ల పిఎం కిస్తాన్, రైతు భరోసా పథకాలకు అర్హులు అవుతారని తెలిపారు. పకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నుంచి పరిహారం వస్తుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం గ్రామంలో ఉన్న రైతు భరోసా కేంద్రాన్ని రైతులు సందర్శించాలని కోరారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లాకలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

కృష్ణా బోర్డు కోసం మళ్లీ ఉద్యమం

- కర్నూలులోనే ఏర్పాటు చేయాలని డిమాండ్
- 17న ఉమ్మడి జిల్లాలో నిరసనలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కోసం మళ్లీ ఉద్యమం సాగనుంది. కర్నూలులోనే కృష్ణా బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో ఆందోళనలు నిర్వహించారు. మళ్లీ ఆందోళనలను తిరిగి ప్రారంభించనున్నారు. 17న ఉమ్మడి జిల్లాలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు...

ఒకప్పటి రాజధాని అయిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో గుంద్రేవులతో పాటు కృష్ణానదీ యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం కర్నూలులోనే ఏర్పాటు చేయాలనే డిమాండ్ మరోసారి తెరపైకి వచ్చింది. బోర్డు సాధన కోసం తీవ్ర ఉద్యమం చేసేందుకు ఉద్యమకారులు సిద్ధమవుతున్నారు. ఈ నెల 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా జలాల నుంచి హంద్రీనీవా పథకం ద్వారా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు నీరు అందుతుంది. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సైతం నీటిని పంపుతున్నారు. రాయలసీమకు నీటి పంపిణీలో సమన్యాయం జరగాలన్నా, స్థానిక నీటి అవసరాలు గుర్తించాలన్నా బోర్డు కార్యాలయం ఇక్కడే ఏర్పాటు చేయాలని సీమ వాసులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం కృష్ణా బోర్డు విశాఖకు తరలించాలని కేంద్రంకు లేఖ రాయగా, అంతక ముందు



టిడిపి ప్రభుత్వం విజయవాడలో ఏర్పాటు చేయాలని కేంద్రంకు లేఖ రాసిన సంగతి విధితమే. రాష్ట్ర విభజన సమయంలో కృష్ణా బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణ కమిటీ కూడా సూచించింది. అందుకు అనుగుణంగా గత ప్రభుత్వంలో బోర్డు ఏర్పాటు కోసం కర్నూలులో స్థలాన్ని కూడా ఎంపిక చేశారు. బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలని మూడేళ్లుగా డిమాండ్ కొనసాగుతూనే ఉంది. ఇదే సమయంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి నేతృత్వంలో మరోసారి ఆ డిమాండ్‌తో భారీ సమావేశం నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీలతో సోమవారం నంద్యాలలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో పలు రాజకీయ పార్టీ నేతలతో పాటు, వామపక్షాలు, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. వీరందరి నేతృత్వంలో నిర్వహించిన సమీక్ష మేరకు కృష్ణా బోర్డును కర్నూలులోనే ఏర్పాటు చేయాలన్నది ప్రధాన డిమాండ్. ఈ క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 17న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కృష్ణా నదికి ఏ మాత్రం సంబంధం లేని విశాఖపట్నంలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పున:సమీక్షించుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశం సూచించింది. కృష్ణానది యాజమాన్య బోర్డు కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఏర్పాటుకు అత్యంత ఆవశ్యకత, అనుకూలమైన అంశాల గురించి సమగ్రంగా వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల నీటి వినియోగానికి, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైనది శ్రీశైలం రిజర్వాయర్ కావడంతో కృష్ణా జలాల నిర్వహణ, వినియోగంపై పర్యవేక్షణకు శ్రీశైలం రిజర్వాయర్ ఉన్న కర్నూలులో బోర్డు ఏర్పాటు చేయాలని రైతు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాలనా వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ రాయలసీమలో న్యాయ రాజధాని ఏర్పాటును ప్రకటించిన ప్రభుత్వం, రెండు తెలుగు రాష్ట్రాలు కృష్ణా జలాల వినియోగంలో రోజువారి వివాదాల పరిష్కారానికి కీలకమైన న్యాయవ్యవస్థలో భాగమైన కృష్ణానది యాజమాన్య బోర్డు ఏర్పాటును కర్నూలులో ఏర్పాటు చేయడంతో తొలి అడుగు వేయాలని ప్రభుత్వానికి రైతు, ప్రజా సంఘాల నేతలు సూచిస్తున్నారు.

నేడు శ్రీశైలానికి కర్ణాటక సిఎం రాక

- పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు : కలెక్టర్

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దర్శనార్థం, వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు శుక్రవారం కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై శ్రీశైలం రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం శ్రీశైలం దేవస్థానంలోని కమాండ్ కంట్రోల్ సమావేశ మందిరంలో కర్ణాటక రాష్ట్ర సిఎం పర్యటన కార్యక్రమం ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్ర సిఎం బసవరాజ్ బొమ్మై శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్ నుండి బయలుదేరి బసవేశ్వర వీరశైవ విద్యావరదాక్ సంఘ అన్నదాన మందిరం చేరుకొని ప్రారంభిస్తారని తెలిపారు. అనంతరం కంబి మండప హాస్పటల్ వ్యూను పరిశీలిస్తారని చెప్పారు. 1.30 గంటల నుండి 2.30 గంటల వరకు రాష్ట్రీయ ధర్మ జాగృతి మహాసమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం 3.15 గంటలకు స్వామి అమ్మవార్లను దర్శించుకుంటారని పేర్కొన్నారు. 3:45 గంటలకు జగద్గురు నిత్యాన్నదాన మందిరంలో భోజనాన్ని స్వీకరిస్తారని, అనంతరం భ్రమరాంబా అతిథి గృహం నుంచి సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకుని ఓర్వకల్ ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరి వెళ్తారని తెలిపారు. రాష్ట్రీయ ధర్మ జాగృతి మహాసమ్మేళన కార్యక్రమంలో సభా వేదికపై పాల్గొనే ప్రముఖుల నివేదిక ఆధారంగా కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించాలని డిఆర్‌డిఎ పిడిని ఆదేశించారు. బసవేశ్వర వీరశైవ విద్యా వరదాక్ సంఘ అన్నదాన మందిరాన్ని ప్రారంభించే శిలాఫలక ఆవిష్కరణ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించాలని ఐటిడిఎ పిఒ రవీంద్రా రెడ్డిని ఆదేశించారు. జిల్లా ఎస్‌పి రఘువీర్‌రెడ్డి మాట్లా డుతూ కర్ణాటక సిఎం పర్యటనను అధికారులు, పోలీసులు అందరు సమన్వయంతో విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్, ఎస్పీలు కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొనే ప్రదేశాలను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ పుల్లయ్య, ఆత్మకూరు ఆర్‌డిఒ ఎం.దాసు, ఆర్అండ్‌బి ఎస్ఈ సురేష్ బాబు, డిఆర్‌డిఎ పిడి శ్రీధరరెడ్డి, డిఎంహెచ్‌ఒ వెంకటరమణ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ మనోహర్, దేవస్థానం ఇఒ లవన్న, ఇఇ వి.రామకృష్ణ, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్

బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై

పోరాటలకు సిద్ధం కావాలి : సిపిఎం

ప్రజాశక్తి - పాములపాడు

దేశంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం నంద్యాల జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పాములపాడులోని సిపిఎం కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ముస్లిం, దళితులపై దాడులు పెరిగాయన్నారు. నల్ల చట్టాలు, నోట్ల రద్దు చేసి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. కరోనా సమయంలో ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డా కేంద్రం ఆదుకోలేదన్నారు. ఎన్నికల ముందు నల్లధనాన్ని ప్రతి ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా రాష్ట్రాల్లో అడ్డదారిలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందని, స్కీం వర్కర్లపై వేధింపులు పెరిగాయన్నారు. రాష్ట్రంలో బిజెపి వ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఏపీలో తెచ్చిన జీవో నెంబర్ ఒకటిని సంక్రాంతి భోగి మంటల్లో దహనం చేయాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సామన్న, నాయకులు హనుమంతు, వెంకటేశ్వరరావు, రవణమ్మ, బాల యేసు, ఎస్ఆర్ రమణ పాల్గొన్నారు.

మిర్చి కొనుగోళ్లకు ముందుకు రండి

- ట్రేడర్లు లైసెన్సులు తీసుకోండి
- మార్కెట్ యార్డ్ కమిటీ డిప్యూటీ డైరెక్టర్ కల్పన, ఎడి రెహమాన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రైతులు పండించిన మిర్చి పంటను వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా కొనుగోలు చేసేందుకు ట్రేడర్లు, కమీషన్ ఏజెంట్లు ముందుకు రావాలని నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డిప్యూటీ డైరెక్టర్ కల్పన కోరారు. గురువారం నంద్యాలలోని టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డులోని తన కార్యాలయంలో మార్కెటింగ్ ఎడి రెహమన్‌తో కలిసి ఆమె కోల్డ్ స్టోరేజ్ గోడౌన్ల యాజమానులతో, కమీషన్ ఏజెంట్లతో మిర్చి కొనుగోళ్లపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నంద్యాల టెక్కె మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రాలను త్వరలో ప్రారంభిస్తున్నామని తెలిపారు. మిర్చి కొనుగోలుదారులు, కమీషన్ ఏజెంట్లు లైసెన్సులు తీసుకొని కొనుగోలు చేసేందుకు ముందుకు రావాలన్నారు. వారంలోగా లైసెన్సులు అందజేస్తామన్నారు. రైతులు మార్కెట్ యార్డ్ ద్వారా మిర్చి అమ్ముకోవాలని గ్రామాల్లో అవగాహన కల్పిస్తామన్నారు. జిల్లాలో రైతులు మిర్చిని అమ్ముకోవడానికి గుంటూరు జిల్లా మార్కెట్ యార్డ్‌కి వెళ్తున్నారని, అంత దూరం వెళ్లకుండా స్థానికంగానే అమ్మకాలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. మిర్చిని కొనుగోలు చేసేందుకు కోల్డ్ స్టోరేజ్ గోదాముల యజమానులు, కమీషన్ ఏజెంట్లు సానుకూలంగా స్పందించా రన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో కోల్డ్ స్టోరేజీ గోదాముల యజమానులు, కమీషన్ ఏజెంట్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ట్రేడర్లు, కమిషన్ ఏజెంట్లతో చర్చిస్తున్న డిప్యూటీ డైరెక్టర్ కల్పన, మార్కెటింగ్ ఎడి రెహమాన్

బైజూస్ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

విద్యారంగాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వమే కార్పొరేట్ విద్యా సంస్థ అయిన బైజూస్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.సుధాకర్, జిల్లా కార్యదర్శులు సత్య ప్రకాశం, బాబా ఫకృద్దీన్‌లు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో 2023 డైరీ, కాలెండర్, అధ్యాపక దర్శినిలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయునికి టెక్నాలజీ ప్రత్యామ్నాయం కాదని, కేవలం సహాయకారిగా మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇంతవరకు విద్యారంగంలో ప్రావీణ్యం లేని బైజూస్ సంస్థ ట్యూషన్లు మాత్రమే నడిపేదని, అటువంటి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ విద్యారంగాన్నే అప్పగించడం యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. బైజూస్‌లో ఉన్న కంటెంట్, పాఠ్య పుస్తకాలలో ఉన్నది, ఉపాధ్యాయుడు బోధించే కంటెంట్‌లో తేడా ఉందని, దీనివల్ల విద్యార్థులు గందరగోళానికి లోనవుతున్నా రని అన్నారు. బైజుస్ చెప్పే విద్యా విధానం నాణ్యమైనదని ప్రభుత్వం ఎలా అంచనాకు వచ్చిందో ఉపాధ్యాయ సంఘాలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పులతో నడిచే బైజుస్ సంస్థకు పాఠాలు చెప్పే బాధ్యతను అప్పజెప్పడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు.

భవిష్యత్తులో ట్యాబుల్లోనే పాటలు చెప్పేటట్లుగా, ఉపాధ్యాయుల సందేహాలు తీర్చే వారిగా మిగిలిపోతారని ఆందోళన వెలిబుచ్చారు. బైజుస్‌తో చేసుకున్న ఒప్పందాన్ని ఇప్పటికైనా పునఃపరిశీలించి రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు నబిరసూల్, వెంకటయ్య, నరసింహుడు, ప్రసాద్, విజయ్, సురేంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



బ్రహ్మోత్సవాల ప్రారంభ పూజలో ఇఒ దంపతులు

శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీశైలం

మకర సంక్రమణను పురస్కరించుకుని శ్రీశైలంలో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. పంచాహ్నిక దీక్షతో ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాలు 7 రోజులపాటు నిర్విఘ్నంగా స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు, వాహన సేవలు, అలంకారాలు జరగనున్నాయి. ఇందులో భాగంగా మొదటి రోజు సాంప్రదాయబద్ధంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న దంపతులు, వేద పండితులు యాగశాల ప్రవేశం చేసి గణపతి పూజ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, రుద్ర హెూమం, చండీ హెూమం, నవగ్రహ మండపరాధనలు, కళార్చనలు, జపానుష్టానములు, పారాయణలు నిర్వహించారు. ఆ తర్వాత శివ సంకల్పం, గణపతి పూజ, చండీశ్వర, కంకణ, కంకణ ధారణ, రుత్విగ్వరణం, అఖండ దీప స్థాపన, అనంతరం సాయంకాలం అంకురార్పణ, ధ్వజారోహణ, ధ్వజపతాకావిష్కరణ కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు.

'శ్రీ గురురాఘవేంద్ర'లో వివేకానంద జయంతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాలలోని శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'దేశ అభివృద్ధిలో యువత పాత్ర' అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో 20 మంది యువత పాల్గొని ప్రసంగించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డిలు విజేతలు కౌసల్య, ఆకాష్, ఉదయ రమ్య, పావని, మహాదేవిలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కూరా ప్రసాద్, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు వివి.శివరామిరెడ్డి, మెగా నాగరాజు, యువత పాల్గొన్నారు.



బహుమతులు సాధించిన విజేతలతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

జీవో నెంబర్ 1ని రద్దు చేయాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్

ప్రజాశక్తి - నంద్యాల

ప్రజాస్వామ్య హక్కులను కాల రాసేందుకు జారీ చేసిన జీవో నెంబర్ 1ని వెంటనే రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. జీవో 1ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం నంద్యాల శ్రీనివాస కాంప్లెక్స్‌లోని ఎస్టియు భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ఈ చీకటి జీవో తెచ్చారని, సిఎం జగన్ అధికారంలోకి వచ్చాక భావ ప్రకటనపై దాడి ఎక్కువైందని అన్నారు. జగన్ ఇంటికి పోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. సిఎం, మంత్రుల పర్యటన సమయంలో వామపక్ష, విద్యార్థి సంఘాల నాయకులు తమ నిరసన తెలుపుతూ వినతి పత్రాలు అందజేస్తారని తెలిపారు. విద్యార్థి సంఘాల పోరాటాల ఫలితంగానే కర్నూలుకు రాయలసీమ యూనివర్సిటీ దక్కిందన్నారు. పర్యటన సమయంలో ప్రజా సంఘాలు నిరసన చేస్తే వారిని అడ్డుకునే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్, టిడిపి ఫ్లోర్ లీడర్ మహబూబ్ వలి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. ఎస్.బాబా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతలయ్య, ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి నరసింహులు, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, ఐయుఎంఎల్ జిల్లా కార్యదర్శి మౌలానా అబ్దుల్ సలాం, ఏపియుడబ్ల్యూజె రాష్ట్ర నాయకులు శ్యాంసుందర్ లాల్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి నరసింహులు, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ, జనసేన పార్టీ నాయకులు సందీప్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు రఫీ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు శంకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు సురేష తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర నాయకులు రామాంజనేయులు

శాంతి రాం ఫార్మసీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పాణ్యం :

శాంతిరాం ఫార్మసీ కళాశాలలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలుగు వారి వస్త్రధారణలో తెలుగు అమ్మాయి-తెలుగు అబ్బాయి అంటూ నిర్వహించిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, కళాశాల ముంగిళ్లలో ముత్యాల ముగ్గులు, గొబ్బెమ్మలు సంప్రదాయాన్ని చాటి చెప్పాయి. అలాగే విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, గాలిపటాలు అందరిని అలరించాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి మధుసూదన్ శెట్టి మాట్లాడుతూ ఆధునికత పేరుతో పెడదోవ పడుతున్న యువతకు తెలుగు వారి సాంప్రదాయాలను చాటి చెప్పడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. చివరగా సంక్రాంతి రుచులతో ఫుడ్ ఫెస్ట్ విద్యార్థులు నిర్వహించారు.



కళాశాల ఆవరణంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి - నంద్యాల

విజయ పాల డైరీలో అక్రమంగా తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తోట మద్దులు, జిల్లా సహాయ కార్యదర్శులు వెన్న బాల వెంకట్, డి.లక్ష్మణ్, పి. వెంకట లింగంలు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక నూనెపల్లె కోవెలకుంట్ల జంక్షన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ పెట్టుకున్నారనే నెపంతో 20 సంవత్సరాల నుంచి పని చేస్తున్న కార్మికులను తొలగించడం అన్యాయమన్నారు. గత నాలుగు నెలలుగా అనేక రూపాల్లో ఆందోళన చేస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. లేబర్ అధికారులు ఎవరికోసం పని చేయడానికి ఉన్నారో అర్థం కావడం లేదన్నారు. అకారణంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జైలాన్, విజయ పాల డైరీ కార్మికులు సుబ్బయ్య, ప్రసాదు, శేఖర్, ఏసు, హమాలీలు కార్మికులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని మార్కెట్ కమిటీ గౌరవాధ్యక్షులు, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మార్కెట్ యార్డ్‌లో పాలకవర్గ సమావేశం మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు గంధం రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మార్కెట్ యార్డ్ కమిటీ రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మార్కెట్ కమిటీ గోదాముల్లో రైతులు తమ ఉత్పత్తులు నిల్వ ఉంచుకునేలా చర్యలు చేపట్టామన్నారు. మార్కెట్ యార్డులో 7000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాములు రైతుల కోసం అందుబాటులో ఉంచామన్నారు. ఆయకట్టు రహదారులను నిర్మించి పొలాలకు రైతుల రాకపోకలను సులభతరం చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కోరామన్నారు. రైతుల ప్రయోజనాల కోసం అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ అధ్యక్షులు గంధం రాఘవరెడ్డి మాట్లాడుతూ గోదాముల్లో బస్తాకు కేవలం మూడు రూపాయలు బాడుగ చెల్లించి ధాన్యాన్ని నిల్వ ఉంచుకొనేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు పిక్కిలి నరహరి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వైసిపి సీనియర్ నేత బంగారు రెడ్డి మృతి

- నివాళ్లులర్పించిన ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

నంద్యాల మండలం చాబోలు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ రైతు నాయకుడు సింగారెడ్డి బంగారు రెడ్డి గురువారం గుండె పోటుతో మరణించారు. విషయం తెలిసిన నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి గ్రామానికి చేరకుని నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బంగారు రెడ్డి చాబోలు గ్రామ అభివృద్ధి కోసం నిత్యం ఆరాటంపడే వారని, గ్రామ సచివాలయం కోసం 30 లక్షలు విలువ చేసే స్థలాన్ని ఉచితంగా ఇచ్చిన దాత అని కొనియడారు. ఆయనతో పాటు వైఎస్ఆర్‌సిపి నాయకులు నాగనంద రెడ్డి ఉన్నారు. **నంద్యాల :** బంగారు రెడ్డి మరణం తీరని లోటని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు తీవ్ర సంతాపం తెలియజేశారు.



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ఉయ్యాలవాడ

ఉయ్యాలవాడలో రేనాటి సూర్యచంద్రుల సేవా సమితి ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం గురువారం నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అన్న దాత బుడ్డా వెంగళ్రెడ్డి, స్వామి వివేకానంద చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రేనాటి సూర్యచంద్రుల సేవా సమితి కన్వీనర్ డికె.బాబు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపు 35 మందికి పైగా యువకులు, రైతులు, శ్రామికులు, విలేఖరులు, సచివాలయం సిబ్బంది తదితరులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదాతలకు సర్టిఫికెట్‌తో పాటు వివేకానంద స్ఫూర్తి పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ సి మద్దిలేటి, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ కర్నూల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, డిఎఫ్ఒ రాజు నాయక్, ప్రతినిధులు మధు తదితరులు పాల్గొన్నారు.



రక్తదాతకు సర్టిఫికెట్ అందజేస్తున్న రెడ్‌క్రాస్ సొసైటీ నాయకులు


సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

జిఒ 1ని రద్దు చేయాలి

- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ర్యాలీలు, సభలను నిషేధించే చీకటి జిఒ 1ని రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో సిఐటియు మండల కన్వీనర్ బి.రాముడు, నాయకులు బి.గోవర్ధనమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాల హక్కులు కాలరాసే జిఒ 1ని రద్దు చేయాలని, రద్దు కోసం పోరాటం చేయాలని కోరారు. సిఐటియు నాయకులు ఆంథోని, శివలక్ష్మి, గుంటప్ప, రామన్న, నాగలక్ష్మి, సులోచన, రంగ లక్ష్మి, వ్యకాస నాయకులు హనుమంతు, నరసింహులు పాల్గొన్నారు. **కోసిగి (రూరల్)** తహశీల్దార్ కార్యాలయం ముందు జిఒ 1ని రద్దు చేయాలని నిరసన చేపట్టారు. ఆర్ఐ తిక్కస్వామికి వినతిపత్రం అందజేశారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి కె.ఉలిగయ్య అధ్యక్షత వహించారు. ఎఐటియుసి తాలూకా కార్యదర్శి పల్లిపాడు టి.లోకేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతు సంఘం తాలూకా అధ్యక్షులు ఎం.గోపాల్, ఎఐవైఎఫ్ తాలూకా ప్రధాన కార్యదర్శి రాజు, ప్రజా సంఘాల నాయకులు సిద్ధయ్య, ముకప్ప, వీరన్న పాల్గొన్నారు.

ఉపాధి కూలీల హాజరు పెంచాలి

- ఏపీడీ మల్లేశ్వరి

ప్రజాశక్తి - చిప్పగిరి


నేమకల్లులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఏపీడీ

గ్రామాల్లో ఉపాధి కూలీల హాజరు పెంచాలని ఏపీడీ మల్లేశ్వరి ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. గురువారం నగరడోనా, నేమకల్ గ్రామాల్లో ఎపిఒ మాధవ శంకర్ ఆధ్వర్యంలో ఉద్యాన పంటలను, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కూలీలను కోరారు. ఏ గ్రామంలో కూడా వలస అనే మాట రాకుండా పనులు కల్పించాలని ఉపాధి సిబ్బందిని కోరారు. పనులు కల్పించడంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కుటుంబానికీ వంద రోజుల పని దినాలు కల్పించాలని సూచించారు. రోజుకు రూ.257 వేతనం అందేలా చూడాలన్నారు. రైతులకు ఉద్యాన పంటలపై అవగాహన కల్పించి పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని తెలిపారు. జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం పూర్తి చేయాలని చెప్పారు. ఎంపిటిసి సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మారుతి, రంగస్వామి పాల్గొన్నారు.

జల జీవన్ మిషన్‌తో ప్రతి ఇంటికీ కుళాయి

- సర్పంచి శివన్న, పంచాయతీ కార్యదర్శి జ్యోతి

ప్రజాశక్తి - నందవరం


అవగాహన కల్పిస్తున్న అధికారులు

జలజీవన్ మిషన్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతి ఇంటికీ మంచి నీటి కుళాయి ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచి బి.శివన్న, పంచాయతీ కార్యదర్శి ఎస్.జ్యోతి తెలిపారు. గురువారం పెద్దకొత్తిలి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఎ - ఎస్‌వైఎ టీం లీడర్ కె.గోరంట్ల మాట్లాడారు. గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన నీరు అందించడమే లక్ష్యంగా జల జీవన్ మిషన్ ప్రారంభించినట్లు తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సర్పంచి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామ నీటి, పారిశుధ్య కమిటీ ఏర్పాటు చేశారు. ఐఎస్ఎ - ఎస్‌వైఎ సిబ్బంది ఎల్.మునీర్ అహ్మద్ బాషా (ఐఈసీ), బి.వీరేష్ (ఎస్‌డి), రాఘవేంద్ర (ఫెసిలిటేటర్) పాల్గొన్నారు.

'ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి'

ఆదోనిరూరల్ : ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని ఎపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం ఎపిటిఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షులు మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి, వారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలని కోరారు. అర్హత ఉన్న ఎస్‌జిటిలకు పదోన్నతి కల్పించి ఉన్నత పాఠశాలలో అవసరమైన పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఎపిటిఎఫ్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు రఘురామయ్య, ఎపిటిఎఫ్ నాయకులు వెంకటేశులు, తిక్కస్వామి, పార్థసారథి, రామసుబ్బారెడ్డి, రాఘవేంద్ర, భీమన్న పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి - రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

ప్రజాశక్తి - దేవనకొండ

అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఉపాధి, కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం మండలంలోని ఐరన్ బండ బి సెంటర్, గుమ్మరాళ్ల గ్రామాల్లో సర్పంచి భాగ్యమ్మ, వైసిపి నాయకులు నరసింహ స్వామి ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ముందుగా గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో మంత్రి ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజలతో చర్చించారు. సిసి రోడ్లు, డ్రెయినేజీ కాలువ నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామస్తులు కోరారు. గ్రామ సచివాలయాలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.20 లక్షలతో వాటి నిర్మాణాలను పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించామని చెప్పారు. ప్రజల ప్రశాంత జీవనానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి పట్టం కట్టాలని ప్రజలను కోరారు. తహశీల్దార్ సుదర్శనం, ఎంపిడిఒ గౌరీ దేవి, ఎఒ సురేష్ బాబు, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, జడ్‌పిటిసి కిట్టు, ఎంపిపి భర్త ఉమాంబ, వైసిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, ఎల్‌కె.శ్రీనివాసులు, పల్లెదొడ్డి చంద్రన్న, కొత్తపేట బాబు, పాలకుర్తి ప్రతాప్, తిరుమలేష్ నాయుడు, లక్ష్మన్న, ప్రకాశం పాల్గొన్నారు.


ప్రజలతో మాట్లాడుతున్న గుమ్మనూరు జయరాం

18న ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఈనెల 18న మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్ఐ, కానిస్టేబుల్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్ కుమార్, పట్టణ నాయకులు అజిత్, మండల నాయకులు వీరేంద్ర తెలిపారు. గురువారం ఆర్ఎంకె కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఆశ లుక్మాన్ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్ష రాసే వారిలో భయాన్ని పోగొట్టడానికి ఎమ్మెల్సీ లక్ష్మణరావు బృందం ఆధ్వర్యంలో ఈ మోడల్ పేపర్లు తయారు చేసినట్లు తెలిపారు. ఎంతవరకు చదువుకున్నామనే ఉద్దేశంతో నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపడం కోసం ఈ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. పరీక్ష ఫీజు రూ.100 ముందుగా చెల్లించి పేరు నమోదు చేయించుకోవాలని కోరారు. పరీక్ష ఆర్ఎంకె కోచింగ్ సెంటర్‌లో మధ్యాహ్నం 2 నుంచి 5 గంటల వరకు ఉంటుందన్నారు. ఇతర వివరాలకు సురేష్ : 9550487278, అజిత్ : 9182007262, వీరేంద్ర : 9392941602 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు.


గోడపత్రికను విడుదల చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆదోని ఇన్‌ఛార్జీ ఎన్.మల్లప్ప ఆవిష్కరించారు. 2023వ సంవత్సరంలో ఆదోని నియోజకవర్గ ప్రజలకు, రైతులకు మంచి జరగాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు జనసేన పార్టీ తరఫున ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆధిపత్యం కోసమే...

- శివకుమార్ గౌడ్ దారుణ హత్య
- పాత కక్షలూ మరో కారణం
- ఐదుగురు నిందితులు అరెస్టు
- వేటకొడవళ్లు, సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- డీఎస్పీ వినోద్‌కుమార్

ప్రజాశక్తి - ఆదోని

ఆధిపత్యం కోసమే శివకుమార్ గౌడ్‌ను దారుణంగా హత్య చేశారని, ఈ కేసులోని ఐదుగురు నిందితులను అరెస్టు చేశామని ఆదోని డీఎస్పీ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం డీఎస్పీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితులను, వారి నుంచి స్వాధీనం చేసుకున్న వేట కొడవళ్లను, సెల్ ఫోన్లను, ద్విచక్ర వాహనాలను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడారు. ఈనెల 7న కౌతాళం మండలం పాత కుంబాలనూర్ గ్రామ శివారులో ఈడిగ శివకుమార్ గౌడ్‌ను హత్య చేశారని తెలిపారు. కేసులో ప్రధాన నిందితులు రామన్న గారి బసన్న గౌడ్, హరిజన దేవన్న, హరిజన రాము, హరిజన ముదియప్ప, రామన్న గౌడ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు చెప్పారు. కౌతాళం మండలం నదీచాగి గ్రామానికి చెందిన రామన్న గౌడ్ గ్రామంలో ఓ ప్రధాన పార్టీలో కొనసాగుతున్నారని, ఇతనికి అనుచరునిగా ఈడిగ శివకుమార్ గౌడ్ ఉంటూ రాజకీయాల్లో తిరిగేవారని వివరించారు. ఈ ఇద్దరు కలిసి 2015లో పొలం విషయంలో అదే గ్రామానికి చెందిన డీలర్ ఈరన్న హత్య కేసులో ముద్దాయిలుగా ఉన్నారని తెలిపారు. ఈ కేసును పెద్ద మనుషుల సమక్షంలో కొంత డబ్బు ఒప్పందం కుదుర్చుకుని (ఇందులో సగభాగం రామన్న గౌడ్ మిగిలిన సగభాగం మృతుడు శివకుమార్ గౌడ్ ఇవ్వాలని) రాజీ చేసుకున్నారని చెప్పారు. ఈ విషయంలోనే రామన్న గౌడ్‌కు, శివకుమార్ గౌడ్‌కు మనస్పర్థలు వచ్చి రాజకీయంగా, వ్యక్తిగతంగా కక్ష పెంచుకున్నారని తెలిపారు. 2020లో రామన్న గౌడ్ అనుచరుడైన హరిజన దేవన్నపై శివకుమార్ గౌడ్ కత్తితో దాడి చేశారని చెప్పారు. ఈ ఘటనపై కౌతాళం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో వారి మధ్య కక్షలు మరింత పెరిగాయని తెలిపారుర. దీనంతటికీ కారణం రామన్న గౌడ్ అని శివకుమార్ గౌడ్ భావించి ఎలాగైనా రామన్న గౌడ్‌ను హత్య చేయాలని 2021 నవంబర్‌లో కర్ణాటకలోని సిరుగుప్ప తాలూకా హచ్చోల్లి పోలీసు స్టేషన్ పరిధిలో రామన్న గౌడ్ వాహనంపై దాడి చేశారని చెప్పారు. ఆ దాడిలో వాహనంలో రామన్న గౌడ్‌కు బదులుగా అతని సోదరుడు బసవన్న గౌడ్ ఉండడం వల్ల అతన్ని కొట్టి వదిలిపెట్టారని తెలిపారు. హచ్చోల్లి పోలీసులు శివకుమార్ గౌడ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. మరోసారి 2022 జూన్‌లో శివకుమార్ గౌడ్ కర్ణాటక రాష్ట్రంలోని మాన్వికి చెందిన గ్యాంగ్‌తో సుఫారీ మాట్లాడుకొని రామన్న గౌడ్‌ను హత్య చేసేందుకు పథకం వేశారని తెలిపారు. అప్పట్లో కౌతాళం ఎస్ఐ నరేంద్ర కుమార్ రెడ్డి, పోలీసులు చాకచక్యంగా ఆ గ్యాంగ్‌ను పట్టుకుని కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు పంపారన్నారు. తర్వాత రాజకీయంగా ఇద్దరూ ఒకే పార్టీలో ఇమడలేక 2022 ఆగస్టులో శివకుమార్ గౌడ్ మరో పార్టీలోకి మారారని తెలిపారు. అప్పటి నుంచి శివకుమార్ గౌడ్, రామన్న గౌడ్‌కు పోలీసులు అనేక సార్లు కౌన్సెలింగ్ ఇచ్చారని చెప్పారు. నదీచాగి గ్రామంలో ముందు జాగ్రత్త చర్యగా పోలీసు పికెట్ కూడా నిర్వహిస్తూ రెండు గ్రూపులపై ప్రత్యేక దృష్టిని ఉంచినట్లు తెలిపారు. వ్యక్తిగత కక్షల నేపథ్యంలో శివకుమార్ గౌడ్‌ను ఈనెల 7న గ్రామ శివారులో కల్లు దుకాణం వద్ద మూకుమ్మడిగా దాడి చేసి కళ్లలో కారం పొడి కొట్టి వేట కొడవళ్లతో నరికి చంపి కర్ణాటక రాష్ట్రం మాన్వికి పారిపోయారని చెప్పారు. మృతుని కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. గురువారం ఆదోనిలో లాయర్‌ను కలిసేందుకు వస్తుండగా కోసిగి పోలీసులు నిందితులను అరెస్టు చేసి వారి నుంచి వేటకొడవళ్లు, రెండు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ప్రత్యేక దృష్టి పెట్టి నిందితులను అరెస్టు చేయించారని చెప్పారు. కోసిగి సిఐ ఎలీషా వలీ, కౌతాళం, కోసిగి ఎస్ఐలు నరేంద్ర కుమార్ రెడ్డి, రాజారెడ్డి పాల్గొన్నారు.


నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టిన డీఎస్పీ


భోగి మంటలు వేసి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థినులు

దీక్షా కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని దీక్షా జూనియర్ కళాశాలలో సిఇఒ తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. దీక్షా జూనియర్ కళాశాల విద్యార్థినులు సంక్రాంతి ముగ్గులు వేసి ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఇఒ తిరుమలరెడ్డి మాట్లాడారు. సంక్రాంతి పండగ భారతీయులకు సిరులు తెస్తుందని తెలిపారు. సంక్రాంతి పండగను భోగి, సంక్రాంతి, కనుమ మూడు రోజులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారని గుర్తు చేశారు. ప్రిన్సిపల్ మునిస్వామి, అకాడమిక్ కో ఆర్డినేటర్ మాధవిలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీసుధర్మేంద్రతీర్థుల ఆరాధన

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీరాఘవేంద్రస్వామి మఠంలో శ్రీసుధర్మేంద్రతీర్థుల ఆరాధనను వైభవంగా నిర్వహించారు. గురువారం శ్రీమఠం పూర్వపు పీఠాధిపతులు శ్రీసుధర్మేంద్రతీర్థుల బృందావనాన్ని నిర్మాల్యం చేసి తులసీ అర్చన, పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని వెండి కవచాలతో, పుష్ప హారాలతో అలంకరించారు. పీఠాధిపతులు శ్రీసుబుదేంద్రతీర్థులు శ్రీసుధర్మేంద్రతీర్థుల బృందావనాన్ని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు.

రాఘవేంద్రుని సన్నిధిలో ఈశ్వరప్ప

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీరాఘవేంద్రస్వామిని కర్ణాటక మాజీ ఉప ముఖ్యమంత్రి, బిజెపి నాయకులు ఈశ్వరప్ప గురువారం సతీ సమేతంగా దర్శించుకున్నారు. దర్శనార్థం ఆలయం చేరుకున్న వారికి శ్రీమఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రుని మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. అనంతరం శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు వారికి మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.


పిల్లల బరువును పరిశీలిస్తున్న సూపర్‌వైజర్ ప్రసూన

అంగన్వాడీల్లో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - చిప్పగిరి

మండలంలోని కుందనకుర్తి గ్రామంలో గురువారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. పిల్లలు మంచి ఎదుగుదలతో ఉండాలంటే రక్తహీనతకు గురికాకుండా చూసుకోవాలని తెలిపారు. రోజూ ఆకుకూరలతో కూడిన భోజనం అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి తినాలని సూచించారు. అనంతరం 1వ అంగన్వాడీ కేంద్రంలో పిల్లల అటెండెన్స్ రికార్డులను, మెనూ ప్రకారం వంటను పరిశీలించారు. ఆయా లేకున్నా సంతృప్తికరంగా పనులు చేస్తున్నారని అంగన్వాడీ టీచర్‌కు కితాబు ఇచ్చారు. అంగన్వాడీ టీచర్లు విశాలాక్షి, నిర్మల, ఆయాలు పాల్గొన్నారు.

క్షయవ్యాధిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

క్షయవ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్స విధానంపై డాక్టర్ షేకున్ భాను, డాక్టర్ ఈశ్వర్, ఎంపిహెచ్ఎస్ బాబురాజు అవగాహన కల్పించారు. గురువారం ఆదోనిలోని అరుణ్‌జ్యోతి నగర్, ఇందిరా నగర్, శంకర్ నగర్ యుపిహెచ్‌సిలను సందర్శించి వ్యాధిగ్రస్తులను పరీక్షించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. క్షయవ్యాధి నిర్మూలనకు కలిసికట్టుగా పాటుపడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఆర్‌టిపిసిఆర్ వంటి ఆధునిక పరీక్ష విధానంతో క్షయవ్యాధిని తొలిదశలో నిర్ధారించవచ్చని తెలిపారు. సమతుల్య ఆహారం తీసుకోవడం, సమయానికి మందులు వాడడం వల్ల వ్యాధి నుంచి విముక్తి పొందవచ్చన్నారు. క్షేత్ర స్థాయిలో సర్వేలు నిర్వహించి, గళ్ల పరీక్షలతో టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని సూచించారు.

మండలంలో 4 సీజనల్ హాస్టళ్లు : ఎపిఎం

ప్రజాశక్తి-కోసిగి రూరల్

కోసిగి మండలంలో నాలుగు సీజనల్ హాస్టళ్లను ప్రారంభించినట్లు ఎపిఎం సత్యమ్మ తెలిపారు. గురువారం గ్రామంలోని చాకలి గేరి, ఆది ఆంధ్ర పాఠశాలలో, మండలంలోని ఐరనగల్, కందుకూరు గ్రామాల్లో ఎంపిపి పెండేకల్ ఈరన్న అధ్యక్షతన, వైసిపి మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్, ఐరనగల్ సర్పంచి రామాంజనేయులు ఆధ్వర్యంలో సీజన్ హాస్టళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో ఉండే చదువుకునే పిల్లలు, ఎవరూ లేని పిల్లలు వలస వెళ్లకూడదని రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ హాస్టళ్లను ఏర్పాటు చేసిందన్నారు. వలస వెళ్లే తల్లిదండ్రులు పిల్లలను ఇంటి వద్ద కాకుండా సీజనల్ హాస్టల్‌లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సీజనల్ హాస్టల్‌లో చదువుతో పాటు అన్ని వసతులూ ఉంటాయని తెలిపారు. ఈ సీజనల్ హాస్టళ్లను గ్రామాల్లో ఉన్న పొదుపు గ్రూపు సభ్యులు నడుపుతారని చెప్పారు. వైసిపి నాయకులు నాగేష్, వెలుగు సిసి సౌజన్య, సిఆర్‌పి అనంతరాం పాల్గొన్నారు.


సీజనల్ హాస్టల్‌ను ప్రారంభిస్తున్న ఎంపిపి ఈరన్న

నేటి యువత దేశ భవిష్యత్తు దిక్సూచీలు

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు

ప్రజాశక్తి - ఆదోని

నేటి యువత దేశ భవిష్యత్తు రూపురేఖలు మార్చే దిక్సూచీలని, స్వామి వివేకానంద యువతను మేల్కొలిపే మాటలతో స్ఫూర్తి ప్రదాతగా నిలిచారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు తెలిపారు. గురువారం వివేకానంద జయంతి సందర్భంగా పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రసంగాలతో విదేశాల్లో దేశ ఖ్యాతిని పెంపొందించారన్నారు. దేహం ముక్కలైనా దేశాన్ని ముక్కలు కానివ్వకుండా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత నేటి యువతపై ఉందని తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, భరత్ కుమార్, గౌస్, గణేష్, నాగార్జున, శివ, నరేష్, రాజు, పవన్, సత్య పాల్గొన్నారు. పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వివేకానందుని జయంతిలో భాగంగా యువజనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మురళీ మోహన్ రెడ్డి మాట్లాడారు. యువత క్రమశిక్షణతో మెలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. రాజనీతి శాఖ అధిపతి డాక్టర్ అయ్యప్ప, డాక్టర్ బాలస్వామి, యుగంధర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ అధికారి వెంకటరామి రెడ్డి, గోపాల్ రెడ్డి, విరుపాక్షప్ప, ఈరన్న పాల్గొన్నారు. **దేవనకొండ** ఎఫ్ఆర్ హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఉచ్చీరప్ప అధ్యక్షత వహించారు. పులికొండ రామాంజనేయులు, మద్దిలేటి స్వామి, శ్రీనివాస యాదవ్, హనుమంతు, శివాజీ, భీమేష్, కౌలుట్ల, సమరత ఫౌండేషన్ వీరేష్, మల్లికార్జున రెడ్డి, రంగన్న, రంగస్వామి, రవికుమార్ పాల్గొన్నారు. **హొళగుంద** సీజనల్ హాస్టల్‌లో స్వామి వివేకానందుని జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉషోదయ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ చిన్నహ్యాట నాగరాజు, కార్యకర్తలు సోహెబ్, దుర్గయ్య, రాజా పాల్గొన్నారు.

క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయి

- వైసిపి నాయకులు

ఎమ్మిగనూరు : క్రీడలు సోదరభావాన్ని పెంపొందిస్తాయని, మహిళలు క్రీడల్లో రాణించాలని వైసిపి సీనియర్ నాయకురాలు కె.నిరుపమారెడ్డి తెలిపారు. గురువారం ఎమ్మిగనూరు శ్రీనీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా వైయస్ఆర్ అంతర్ రాష్ట్ర మహిళా ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, జాతీయస్థాయిలో ప్రో కబడ్డీ పోటీలు నిర్వహించడం హర్షణీయమని తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ డి.నజీర్ అహ్మద్, కబడ్డీ ఆర్గనైజర్ రామకృష్ణ, అంజి, రామాంజిని, మెప్మా జిల్లా సమాఖ్య అధ్యక్షులు హేమలత రెడ్డి, మహిళా అధ్యక్షులు అన్నపూర్ణమ్మ పాల్గొన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నిరుపమారెడ్డి

తొలగించిన పింఛన్లను పునరుద్ధరించాలి

- కమిషనర్‌కు టిడిపి వినతి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

తొలగించిన ప్రతి పింఛన్‌నూ పునరుద్ధరించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దయాసాగర్, టిడిపి పట్టణ నాయకులు కలీముల్లా, సుందర్ రాజు, బందే నవాజ్, దాదా, కటారి రాజేంద్ర డిమాండ్ చేశారు. గురువారం టిడిపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. **గోనెగండ్ల**లోని టిడిపి కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ఎంపిడిఒ కార్యాలయం చేరుకున్నారు. అక్కడ నిరసన చేపట్టి, కార్యాలయ అధికారి బాబా భాస్కర్‌కు వినతిపత్రం అందజేశారు. టిడిపి నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, తిరుపతయ్య నాయుడు, రమేష్ నాయుడు, అచ్చుగట్ల ఫక్రుద్దీన్, కులుమాల రాముడు, రంగస్వామి నాయుడు, కొత్తింటి ఫక్రుద్దీన్, గాజులదిన్నె సంజన్న, మదీన, నూర్ అహ్మద్, అడ్వకేట్ పూజారి చంద్రశేఖర్, మిన్నెల్లా, మల్దకల్ పాల్గొన్నారు.


ఎమ్మిగనూరులో మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు


గోనెగండ్లలో వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఆదోని క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ ప్రారంభం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్


పోటీలను ప్రారంభిస్తున్న కమిషనర్, చంద్రకాంత్ రెడ్డి

సంక్రాంతి పండగ సందర్భంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఆదేశాలతో వైసిపి యువ నాయకులు వై.జయ మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ పోటీలను ప్రారంభించారు. గురువారం పట్టణంలోని మున్సిపల్ మైదానంలో డిఎఎస్ లెవెన్, ఎస్‌కెవై లెవెన్ ఆదోని ఛాంపియన్ ట్రోఫీని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, వైసిపి గౌరవాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ పోటీలను క్రీడాకారులు వినియోగించుకోవాలని కోరారు. జాతీయ క్రికెట్‌లో ఆడుతున్న పట్టణానికి చెందిన అంజలి శర్వాణిని చూసి ప్రతి ఒక్కరూ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఉత్తమ ప్రదర్శనతో జిల్లాస్థాయి, రంజి ట్రోఫీ, జాతీయ స్థాయిలో ఆదోనికి గుర్తింపు తీసుకు రావాలని కోరారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో దాదాపు 48 జట్లు పాల్గొన్నాయి. అజీమ్, చాంద్ బాష పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

- జిఒ 1ని రద్దు చేయాలి - సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - హొళగుంద

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని, జిఒ 1ని రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి నాగరాజు కోరారు. గురువారం హొళగుంద బస్టాండ్‌లోని నాగప్ప కట్ట ముందు సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ హాజరయి మాట్లాడారు. ఈనెల 18న జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, స్వచ్ఛభారత్ కార్మికులు, పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఆశా, అంగన్వాడీ వేతనాలు, భద్రత, వారిపై వేధింపులు, దాడులకు వ్యతిరేకంగా మండలాల్లో పోరాటాలు చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన జిఒ 1ని రద్దు చేయాలని కోరారు. అనంతరం బస్టాండ్‌లో జిఒ కాపీలను దహనం చేశారు. సిపిఎం సీనియర్ నాయకులు కట్టప్ప, నాగరాజు, షణ్ముఖ, పొన్నూరు స్వామి, మహానంది, వెంకటేష్ పాల్గొన్నారు.

అద్దె పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలి

- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

ప్రజాశక్తి - ఆదోని


సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న నాయకులు

తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తులకు కల్పించే వసతి గృహాల అద్దె పెంపు నిర్ణయాన్ని విరమించుకోవాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. బిజెపి నాయకులు మహదేవ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. బిజెపి అన్య భాష కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, న్యాయవాది లోకేష్ కుమార్, జిల్లా కార్యదర్శి నాగరాజు గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు మలేకర్ శ్రీనివాసులు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నాగార్జున, యువ మోర్చా నాయకులు శ్రీనివాస్ ఆచారి, శ్రీకాంత్, అజయ్, బాలాజీ, నాగేష్ పాల్గొన్నారు.